



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

వైఎస్ఆర్ కడప

గురువారం 24 జూలై 2025

పేజీలు - 08




## క్రిష్ణమ్మ పరవళ్ళతో...

# సాగు సందడి

### కెసి పరిధిలో వరినారుమడులు - వరితోపాటు ఆరుతడి పంటలు

**రాజుపాళెం, మేజర్‌న్యూస్:** సాగునీరు విడుదలతో కెసిప్రధాన కాలువ చాపాడు ఛానల్ పరిధిలోని ఆయకట్టు రైతులు వరి నారుమడులు వేసుకో వడంలో బిజీగా ఉన్నారు ఇప్పటికే విత్తన వడ్లను మొలకెత్తించి నారదొడ్లలో చల్లుకున్నారు ఈ ప్రాంతంలో సన్నాలు,ఎన్ డి ఎల్, జగిత్యాల వంటి రకాలతో వరి పంటను సాగు చేస్తారు అనుకున్న సమయానికి ముందస్తుగా సాగునీటిని విడుదల చేయడంతో కెసిఆయకట్టు రైతులు వరిపంట సాగుచేసేందుకు ఉపక్రమించారు విత్తన వడ్లు సన్నాల రకం 30 కేజీలు రూ1230 ఎన్ డి ఎల్ రూ1350 ధరలతో రైతులు కొనుగోలు చేశారు అందులో జగిత్యాల రకం తెగుళ్లను తట్టుకొని తొందరగా పంట చేతికి వస్తుంది నేలలోపలనే వరి నారుమడల నుంచి నారును వేరుచేసి నాట్లు వేస్తారు ఈనెల 14నకెసి కాలువలకు సాగునీరు విడుదల చేశారు ప్రస్తుతం వరి నారుమడులలో వరి మొలక విత్తనాలుమొలకెత్తేదశలో ఉన్నాయిగత ఏడాది వరి నాట్లు వేసేందుకు కూలీలు కొరతతో రైతులు అనేక ఇబ్బందులు పడ్డారు బీహార్ రాష్ట్రం నుంచి వచ్చిన కూలీలతో వరి నాట్లు వేసుకోవాల్సి వచ్చింది గత ఏడాది రాజుపాళెం మండలంలో వ్యవసాయ అధికారుల గణాంకాల మేరకు 1954 ఎకరాల్లో వరి పంట సాగు అయింది పూర్తిస్థాయిలో వరి పంట సాగు చేయనప్పటికీ ఎక్కువగా ఆరుతడి పంటలు సాగు అయ్యాయి కెసి ప్రధాన కాలువ పూర్తిస్థాయి నీటి సామర్థ్యం990 క్యూసెక్కుల కాగా ప్రస్తుతం రాజోలి ఆనకట్ట నుండి 200 క్యూసెక్కుల నీరు విడుదల అవుతున్నట్లు ఇరిగేషన్ అధికారులు తెలిపారు చాపాడు ఛానల్ కాలువ సామర్థ్యం250 క్యూసెక్కులు ఉండగా ప్రస్తుతం 100 క్యూసెక్కులు నీటి ప్రవాహం ఉందని తెలిపారు ప్రస్తుతం సాగునీరు వృధా కాకుండావరి నారుమడుల అవసరాల మేరకు సాగునీరు విడుదల చేస్తున్నట్లు అధికారులు తెలుపుతున్నారు కుందూ నదికి7200 వేల క్యూసెక్కుల నీరుప్రవహిస్తోంది ఈ ప్రాంతంలో ప్రస్తుతం ..మిగతా 2వపేజీలో

## సకల శుభాల

# శ్రావణం

25 నుంచి శ్రావణమాసం ప్రారంభం
వ్రతాలు, నోములకు మహిళలు సమాయత్తం
ఆలయాలలో ఏర్పాట్లు చేస్తున్న అధికారులు
శుభకార్యాలకు ఇదే సమయం
పండుగలకు నెలవు.. మహిళలకు ప్రీతి పాత్రం



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్:** తెలుగు క్యాలెండర్ లోని 12 నెలల్లో శ్రావణం ఎంతో విశిష్టమైనది. సకల శుభాలకు ఆవాసంగా నిలిచే శ్రావణమాసం ఈనెల 25న ప్రారంభంకానుంది. ప్రతి ఇల్లు ఒక ఆలయంగా మారి ఉదయము సాయంత్రం వేళల్లో భగవాన్ నామస్మరాలతో మార్మోగనుంది. సామూహిక లక్ష్మీ వ్రతాలు, పవిత్రోత్సవాలు, కృష్ణాష్టమి వేడుకలు వరుసగా ..మిగతా 2వపేజీలో

## వైసిపి నేత సతీష్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు సరికావు

వార్త 2వ పేజీలో

## రాజకీయాల అతీతంగా...

# ధర్మపోరాటానికి సిద్ధం




## పారదర్శకంగా....

# అభివృద్ధి.. సంక్షేమం

జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి
రాంప్ కార్యక్రమంపై దృష్టి సారించాలి
పీ4 అమలు పటిష్టంగా జరగాలి
అన్ని పాఠశాలల్లో నాణ్యమైన, ఆరోగ్యకరమైన రుచికర మధ్యాహ్న భోజనం అందాలి

2లో



# సకల శుభాల శ్రావణం

(మొదటి పేజీ తరువాయి)

జరగనున్నాయి. ఈ నేపథ్యంలో జిల్లాలోని ఆలయాలలో భక్తుల సౌకర్యార్థం అధికారులు ఆయా కమిటీ సభ్యులు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు.

మహిళలకు ప్రత్యేకం. ఈ శ్రావణమాసం మహిళలకు ఎంతో ప్రీతి పాత్రమైంది ధార్మిక, ఆధ్యాత్మిక, వ్యాపార ప్రారంభం వంటి అనేక శుభకార్యాలతో ముడిపడి ఉంది. వివాహము, గృహప్రవేశము, గృహ నిర్మాణము, నామకరణం వంటి అనేక శుభకార్యాలు నిర్వహించడానికి మంచి నెలగా అందరూ భావిస్తారు. కొత్త దంపతులు ఆషాడంలో ఎడబాటుకు గురవుతారు, శ్రావణంలో కలుస్తారు. మహిళలో వ్రతాలు లక్ష్మీదేవికి విశేష పూజలు నిర్వహిస్తారు. ఈ మాసంలో వచ్చే ప్రతి శుక్రవారం ఒక విశిష్టత ఉంటుంది. నెల రోజులుగా ఆషాడ మాసంలో ముహూర్తాలు లేవు. ఈనెల 25వ తేదీ నుంచి శ్రావణమాసం ప్రారంభం కానుండడంతో మహిళలు శ్రావణ లక్ష్మి వ్రతాలను ఆలయాలలో భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు సిద్ధమవుతున్నారు. 26 నుంచి సుమముహూర్తాలు మొదలవుతున్నాయి.

**విష్ణు పూజలకు ప్రసిద్ధి..**

సర్వమంగళ కారిమైన గౌరీ, లక్ష్మి, హరిహరులను విశేషంగా అర్చించే నెల కూడా ఇదే చాంద్రమాసం ప్రకారం శ్రావణాన్ని ఐదో నెలగా పరిగణిస్తారు. ఈనెల పౌర్ణమిన చంద్రుడు శ్రావణ నక్షత్ర సమీపంలో సంచరిస్తున్నందున శ్రావణమాసం అనే పేరు వచ్చినట్లుగా పండితులు చెబుతారు. శ్రావణ నక్షత్రం మహావిష్ణువు జన్మదిన చిత్రం కావడంతో విష్ణు పూజలకు ప్రసిద్ధి. ఈ నెలలో వచ్చే మంగళ , శుక్ర, శనివారం లను అత్యంత పుణ్య ప్రధానమైన గా భావిస్తారు. మంగళవారము గౌరీ పూజలు శుక్రవారంలో లక్ష్మీ పూజలు, శనివారంలలో విష్ణు పూజలు చేస్తారు.

**వ్యాపారులకు ఊరట**

48 రోజులుగా వివాహ ముహూర్తాలు లేకపోవడంతో ప్రధానంగా పెళ్లిళ్లపై



ఆధారపడే వ్యాపారాలు సాగిస్తున్న కళ్యాణ మండపాలు వస్త్ర నగల దుకాణాలు వెలవెలబోయాయి. పెళ్లి తంతు నిర్వహించే పురోహితులు ఖాళీగా ఉన్నారు అలాగే ఫోటోగ్రాఫర్లు క్యాటరింగ్ డెకరేషన్ వారు భోజనాల తయారీ వారు డీలపడ్డారు శ్రావణం మాసం రావడంతో వారికి ఊరట లభించింది.

**శ్రావణమాసంలో ముఖ్యమైన పండుగలు**

శ్రావణమాసంలో ఎన్నో విశేష పండుగలు వస్తాయి. ఈ నెల 26న తొలి శుక్రవారం ఆగస్టు 1వ తేదీ రెండో శుక్రవారం 3న ఆదివారం స్నేహితుల దినోత్సవం, 8వ తేదీ మూడవ వరలక్ష్మీ వ్రతం, 9వ తేదీ రాఖీ పండుగ అదేరోజు జంధ్యాల పౌర్ణమి, 15వ తేదీ నాలుగవ శుక్రవారం, స్వాతంత్ర దినోత్సవం, 16వ తేదీని కృష్ణాష్టమి వంటి ముఖ్యమైన పండుగలు ఉన్నాయి. 22వ తేదీన 5వ శుక్రవారంతో శ్రావణమాసం ముగుస్తుంది. శ్రావణం పూర్తయిన వెంటనే భాద్రపద మాసం వస్తుంది. ఈ ఎడాది ఆగస్టు 27న జరగనున్న వినాయక చవితితో అది ప్రారంభమవుతుంది.

# ఓపెన్ స్కూల్ ను సద్వినియోగం చేసుకోండి

**జిల్లా విద్యాశాఖ అధికారి యస్.శంషుద్దీన్**



**పోరుమామిళ్ళ మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం ద్వారా నిర్వహించే ఓపెన్ స్కూల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి శంషుద్దీన్ కోరారు. బుధవారం పోరుమామిళ్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆయన ఓపెన్ స్కూల్ పోస్టర్స్‌ను జిల్లా కోఆర్డి నేటర్ బోడెల సాంబశివారెడ్డి తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 14 సంవత్సరాల వయసు పైబడిన వారు మరియు చదువు మధ్యలో మానివేసిన వారు, అక్షర జ్ఞానం కలిగిన వారు ఓపెన్ స్కూల్ ద్వారా విద్యాభ్యాసం పొందవచ్చు అన్నారు. అలాగే 15 సంవత్సర ములు నిండిన వారు ఇంటర్మీడియట్ పరీక్షలు దూరవిద్య ద్వారా రాయ వచ్చునన్నారు. సార్వత్రిక విద్యాపీఠం స్థానికంగానే పరీక్ష కేంద్రం కేటాయి స్తుందని తెలిపారు. పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ లో ఫెయిల్ అయిన వారికి కూడా ఓపెన్ స్కూల్ లో అవకాశం ఉందన్నారు. పదవ తరగతి ఏవైనా ఐదు సబ్జెక్టులతో కోర్సు పూర్తి చేయవచ్చని తెలిపారు. గ్రామీణ ప్రాంత మహిళలు, వృత్తి, వ్యాపార రంగాలలో ఉన్నవారు ప్రజాప్రతినిధులు, వివిధ సంఘ సభ్యులు సామాజికంగా వెనుకబడిన వర్గాల వారికి ఓపెన్ స్కూల్ ఒక మంచి అవకాశం అన్నారు. ఓపెన్ స్కూల్లో చేరి విద్యాభ్యాసం చేయాలను కున్నవారు స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండల విద్యాశాఖ అధికారులు ఓపెన్ స్కూల్ కో ఆర్డినేటర్ లను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో కలసపాడు మండల విద్యాశాఖ అధికారి మస్తాన్ వలి, సర్వ శిక్ష అభియాన్ ఎఎయంఓ విజయ భాస్కర్, పెద్దిరెడ్డి రమణారెడ్డి, జయరామ్, ఓపెన్ న్ స్కూల్ కోఆర్డినేటర్ రమణ తదితరులు పాల్గొన్నారు.

# కరువునేలనై...కృష్ణమ్మ పరుగులు

(మొదటి పేజీ తరువాయి)

అడపా దడపా చిన్నపాటి వర్షాలు కురుస్తున్నాయి తప్ప మంచి పదునైన వర్షాలు కురవడం లేదు కెసి కాలువలకు సమృద్ధిగా సాగునీరు వస్తున్నప్పటికీ వరి నాట్లు వేసిన తర్వాత నాట్లు బాగా పచ్చ బడి ఏపుగా పెరిగేందుకు వర్షాలు వస్తేనే ఉపయకరంగా ఉంటుంది కెసి ఆయకట్టు పరిధిలో వరితో పాటు ఆరుతడి పంటలు సాగు చేసేందుకు రైతులు సన్నాహాల్లో ఉన్నారు ఈ ప్రాంతంలో మినుము జొన్న మొక్కజొన్న తదితర పంటలు సాగు చేసేందుకు ఆయకట్టు రైతులు సిద్ధపడుతున్నారు సాగు నీరు కన్నా పదునైన వర్షాలకు ఈ పంటలు సాగు చేయాలనేసమాలోచనలో ఉన్నారు ఏదేమైనాకెసి ఆయకట్టు పరిధిలో కృష్ణా జలాలు పరుగులు తీస్తున్నాయి.

# పేదలకు ఆసరాగా ఎన్డీఏ ప్రభుత్వం

**ఎమ్మెల్యే సహకారంతో అభివృద్ధి**
**టిడిపి బూత్ కన్వీనర్ వెంకటసుబ్బయ్య**



**రాజుపాళెం, మేజర్‌న్యూస్:** ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నెరవేర్చుకుంటూ వస్తూ పేదలకు ఆసరాగా నిలుస్తుందని అయ్యవారిపల్లె 14వ టిడిపి బూతు కన్వీనర్ చెన్నమనేని వెంకటసుబ్బయ్య అన్నారు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా బుధవారం గ్రామంలో ఇంటింటికి వెళ్లి కరపత్రాలను అందిస్తూ సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి రాష్ట్ర టిడిపి కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి సహకారంతో అభివృద్ధి పనులు జరుగు తున్నాయన్నారు ఒకవైపు సంక్షేమం మరోవైపు పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు జరిగాయి అన్నారు మాజీ జెడ్పిటిసి సభ్యులు తోట మహేశ్వరరెడ్డి సూచనల మేరకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు ప్రయోజనాలను ప్రజలకు వివరించడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో నరసింహులు అరుణ్ శివ తదితరులు పాల్గొన్నారు

# పారదర్శకంగా అభివృద్ధి.. సంక్షేమం



**కడప ప్రతినిధి - మేజర్ న్యూస్**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని రకాల అభివృద్ధి పథకాలు, కార్యక్రమాలను.. జిల్లాలో పారదర్శకంగా అత్యంత ప్రాధాన్యతతో అమలు చేయాలని జిల్లా.కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలులో జిల్లాలో రాంప్ కార్యక్రమం, పి4, సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ కార్యక్రమాల అమలు నిర్వహణపై జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.. జేసీ అదితిసింగ్, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు లతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ.. ఎంఎస్ఎంఈ లను ఆర్థికంగా బలోపేతం చేసి పారిశ్రామికంగా జిల్లాను అభివూది చేయడం కోసం రాంప్ కార్యక్రమాన్ని జిల్లాలో సమర్థవంతంగా అమలు చేసేందుకు చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు. రాష్ట్రంలో పేదరికాన్ని సమూలంగా నిర్మూలించే లక్ష్యంలో భాగంగా జిల్లాలో ఇప్పటికే బంగారు కుటుంబాలను ప్రాథమికంగా సర్వే, గ్రామసభలు ద్వారా గుర్తించడం జరిగిందన్నారు. రాంప్ కార్యక్రమంలో భాగంగా..రాష్ట్రంలో ఎంఎస్ఎంఈ ల పనితీరును పెంచడం మరియు వేగవంతం చేయడం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. సూక్ష్మ, చిన్న మధ్య తరహా ఎంటర్ ప్రెన్యూర్లను సాంకేతికంగా, ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు. ఇందుకోసం ప్రపంచ బ్యాంక్ కూడా ప్రభుత్వ రంగానికి ఆర్థిక మద్దతునిస్తోందన్నారు. అందులో భాగంగా జిల్లాలో ఉద్యం వర్క్‌షాప్‌లను నిర్వహించి రిజిస్ట్రేషన్ ప్రక్రియను చేపట్టాలన్నారు. అందుకు గాను అన్ని మండలాల్లో ఎంఎస్ఎంఈ సర్వే చేపట్టడం జరుగుతోందన్నారు. అందుకు అవసరమైన ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అండ్ స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ , ఎంపానెల్మెంట్ ఆఫ్ బిజినెస్ డెవలప్‌మెంట్ సర్వీస్ ప్రొవైడర్లను భాగస్వామ్యం చేయడం జరుగుతోందన్నారు.

**పీ4 ఫౌండేషన్ అమలులో భాగంగా..**

రాష్ట్ర ముఖ్యమంత్రి సూచనలు మేరకు జిల్లాలో ఇప్పటికే జిల్లాలో 78 వేల బంగారు కుటుంబాలను గుర్తించడం జరిగిందని, దాదాపు 10 వేల మందిని ఎంపిక చేసిన మార్గదర్శుల ద్వారా అడాప్ట్ చేసుకోవడం జరిగిందన్నారు. స్వర్ణాంధ్ర జీరో ప్రావర్టీ - పి 4 (పబ్లిక్, ప్రైవేట్ పీపుల్స్ పార్ట్ నర్ షిప్) ద్వారా ఎంపిక చేసిన బంగారు కుటుంబాల జాబితాను మరోసారి పునః పరిశీలన చేసి, మార్పులు చేర్పులతో తుది జాబితాను తయారు చేయడం జరుగుతోందన్నారు. దీనికోసం సచివాలయ సిబ్బంది ద్వారా గ్రామాలు, వార్డుల్లో జులై 17 నుండి ఆగస్టు 5 లోపల గ్రామసభలను నిర్వహించి తుది జాబితాను తయారు చేయడం జరుగుతుందన్నారు. ఆగస్టు 10 నాటికి తుది జాబితాలో ఉన్న బంగారు కుటుంబాలను మార్గదర్శకులు దత్తత తీసుకునేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందన్నారు. బంగారు కుటుంబాలను ఆర్థికంగానే కాకుండా చదువు, వైద్యం, ఇతర మౌలిక సదుపాయాల పరంగా అభివృద్ధి చేసేందుకు మార్గదర్శులు తోడ్పాటును అందిస్తారని తెలిపారు.

**సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ ఏర్పాటుకు..**

సంబంధించి రాష్ట్రానికే ఆదర్శంగా జిల్లా కేంద్రంలోని మున్సిపల్ మెయిన్ స్కూలులో పైలెట్ ప్రాజెక్టుగా.. సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కిచెన్ హాలు నుండి ఈ విద్య సంవత్సరం ప్రారంభం నుండే.. పలు పాఠశాలలకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం సరఫరా జరుగుతోందన్నారు. ప్రతి మండలంలోను ఇలాంటి ఒకే సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మండలంలో అధిక సంఖ్యలో విద్యార్థులు ఉన్న పాఠశాలలో స్మార్ట్ కిచెన్ ఏర్పాటు చేసేందుకు అక్కడి సదుపాయాలను, అనుకూలతలను పరిశీలించి మండలానికి ఒక స్మార్ట్ కిచెన్ లను ఏర్పాటు చేయాలన్నారు. మండల ప్రత్యేకధికారులు, ఎపిడివోలు ఈ విషయంలో ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. విద్యార్థుల సంఖ్యను బట్టి అదనంగా మండలంలో మరొక స్మార్ట్ కిచెన్ ను కూడా ఏర్పాటు చేయవచ్చన్నారు. పైలెట్ ప్రాజెక్టుగా అన్ని మండలాల్లో కిచెన్ ఏర్పాటు, ఫుడ్ సరఫరా సమయం, శుచీ శుభ్రత కు తప్పక పాటించేలా చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కేఎంసి కమిషనర్ మనోజ్ రెడ్డి, కడప, జమ్మలమడుగు, బద్వేలు ఆర్డీవోలు జాన్ ఇర్విన్, సాయిశ్రీ, చంద్రమోహన్, సీపీవో హజరతయ్య, డిఆర్డీఏ, డ్వామా పీడీలు రాజ్యాలక్ష్మి, ఆది శేషారెడ్డి, పరిశ్రమల శాఖ జిఎం చాంద్ బాషా, డిపిఓ ఏవో ఖాదర్ బాషా, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీపీపీలో ఘనంగా భారతీయ మజ్దూర్ సంఘ్(బీఎంఎస్) ఆవిర్భవ వేడుకలు

**ఆంధ్ర రాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు చౌటిపల్లి రామగోపాల్ రెడ్డి**



**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్:** డాక్టర్ ఎం వి ఆర్ రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ నందు భారతీయ మజ్దూర్ సంఘను (బీఎంఎస్) ఆవిర్భావం సందర్భంగా ఆర్టీపిపీలో యూనియన్ కార్యాలయం నందు వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నట్లు ఆంధ్ర రాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు చౌటిపల్లి రామగోపాల్ రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా బి ఎం ఎస్ యూనియన్ జండాను యూనియన్ కార్యాలయంలో ఎగురవేసి వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దత్తు పంత్ బాపూరావు తెంగిడి స్థాపించడం జరిగినదని అన్నారు. బీఎంఎస్ ఏర్పడి దాదాపు 70 సంవత్సరాలు పూర్తి చేసుకుని 71 వ సంవత్సరంలో అడుగుపెడుతుందన్నారు. ముందుగా గీతాలాపన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగినది. తర్వాత ఏపీ జెన్కో కంపెనీ సెక్రటరీ సివిఆర్ ప్రసాద్ రెడ్డి యూనియన్ జండా ఎగర వేయడం జరిగినది. తర్వాత ఏపీ జెన్కో సెక్రెటరీ సివిఆర్ ప్రసాద్ రెడ్డి ప్రసంగించడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమంలో ఆంధ్ర రాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకులు సుధాకర్, సుబ్బారావు, వాసు మరియు డాక్టర్ ఎంవిఆర్ఆర్ టిపిపి రీజనల్ నాయకులు బాబా ఫక్రుద్దీన్, నాగ మునయ్య, వీరారెడ్డి, రాజేష్, బాలాజీ, కాంట్రాక్ట్ కార్మికులు నరేష్, శ్రీను, సుధాకర్ ఆచారి, సుబ్బరాయుడు, హరి, దస్తగిరి, షబ్బీర్, ముస్తఫా మొదలగువారు పాల్గొనడం జరిగినది.

## పొలం పిలుస్తోంది కార్యక్రమం

**పంట నమోదు తప్పనిసరి - మండల వ్యవసాయ అధికారి వి.చెన్నా రెడ్డి**



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల మండలంలోని ఈ కొత్తపల్లి రైతుసేవా కేంద్రం లో మండలవ్యవసాయ అధికారి వి. చెన్నా రెడ్డి అధ్యక్షతన పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి వి. చెన్నారెడ్డి మాట్లాడుతూ రైతులు డ్రోన్ టెక్నాలజీ ద్వారా తక్కువ సమయంలో ఎక్కువ ఎకరాలకు పురుగుమందులు పిచికారి చేసుకున్నట్లయితే ఖర్చులు ఆదా అవుతుంది అదేవిధంగా పెట్టుబడి ఖర్చు తగ్గుతుందని తెలిపారు. ఖరీఫ్‌లో పంటలు సాగు చేసిన రైతులు రైతు సేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించి పంట నమోదు చేపించుకోవాలని తెలిపారు. పంట నమోదుకు సంబంధించిన 'యాప్' అందుబాటులోకి వచ్చిందని ఖరీఫ్‌లో సాగు చేసిన ప్రతి పంటను పంట నమోదు చేయాలని తెలిపారు ప్రకృతి వ్యవసాయ మోడల్ మేకర్ యామిని లతారెడ్డి మాట్లాడుతూ అరటి పొలానికి మొక్కకు కావాల్సిన పోషకాల కోసం జీవామృతం తయారీ అక్కడే డెమోగా చేసి రైతులకు చూపించడం జరిగింది ఈ జీవామృతం తయారీ విధానం 200 లీటర్ల డ్రమ్ము తీసుకు 10 లీటర్ల మూత్రం, 10 కేజీల పేడ,రెండు కేజీల పప్పు దినుసుల పిండి,నల్లబెల్లం గుప్పెడు పుట్ట మట్టి కలిపి ఉదయం సాయంత్రం కర్ర సహాయంతో తిప్పాలి వారం రోజులకు తర్వాత వాటిని మన పొలానికి పారించవచ్చు పది శాతం నీటిలో కలుపుకొని పిచ్చికారి చేయవచ్చు అన్ని రకాల పంటలకు మొక్కకు కావలసిన అన్ని రకాల పోషకాల కోసం ఉపయోగపడుతుందని అన్నారు .ఈ కార్యక్రమంలో మోడల్ మేకర్ యామిని లత, రైతు సేవ కేంద్రం సిబ్బంది, రైతులు హాజరయ్యారు.




## అభి ట్రస్ట్ ఆధ్వర్యంలో అనాధ వృద్ధుడికి అంత్యక్రియలు



**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్:** ఎర్రగుంట్ల మండలం పరిది లోని తిప్పలూరు గ్రామంలో ఉన్న ఎద్దుల పెద్ద శేషమ్మ వృద్ధాశ్రమంలో ఊరు పేరు తెలియని అనాధ వృద్ధుడు మృతి చెందాడు. ఈ విషయమును ఆశ్రమ నిల్వకుడు నాగేంద్ర ద్వారా తెలుసుకున్న అభి ట్రస్ట్ విజయబాబు ఆధ్వర్యంలో అంత్యక్రి యలు నిర్వహించారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న వృద్ధున్ని పొద్దుటూరు స్థానికులు ఎద్దుల పెద్ద శేషమ్మ అనాధ ఆశ్రమ నిర్వాహలకు తెలపడంతో అక్కడికి వెళ్లి తీసుకొని రావటం జరిగింది. ఆ వృద్ధుడు అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయాన్ని ఆశ్రమం నిర్వాహకుడు నాగేంద్ర అభి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్‌కు డాక్టర్ ఎన్.విజయ బాబుకు విషయం తెలు పగా అక్కడికి వెళ్లి సాంప్రదాయ పద్ధతిలో అంతక్రియలు నిర్వహించారు. ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ఎన్.విజయ్ బాబు, నాగేంద్ర ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాధలను అభా గ్యులను ఆదరించడం అన్నం పెట్టడం మరియు అంత్యక్రియలు చేయటం మహా పుణ్యకార్యం అన్నారు, అలాగే ఎవరు లేకుండా మరణించిన వారికి మేమున్నామంటూ అనాధగా కాకుండా సంప్రదాయపద్ధంగా అంత్యక్రియలు నిర్వహిస్తున్నామని అన్నారు, ఎన్ని కష్టాలొచ్చినా ఎదుర్కొంటూ మానవత్వం కలిగిన మాకు దైవానుగ్రహంతోనే కార్యక్రమాలన్నీ ట్రస్ట్ ద్వారా చేస్తున్నామని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎద్దుల ఆదిశేషయ్య సురేంద్ర, ,ట్రస్ట్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి పైపులైను రిపేరు



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి రోడ్ నందు ఎంతో కాలంగా పలు ఇబ్బందులకు ఎదుర్కొంటున్న మంచినీటి పైపులైను రిపేరు చేయించడం జరిగిందని మునిసిపల్ సిబ్బంది పేర్కొన్నారు. వివరాలకు వెళితే బ్రాహ్మణపల్లి రోడ్డులోని నాగుల కట్ట వద్ద గత కొన్ని రోజులుగా మంచినీటి పైపులైను లీకేజీ అవుతుందని పత్రికలలో వచ్చిన వార్తకు స్పందనగా బుధవారం నాగుల కట్ట వద్ద ఉన్న మంచినీటి పైపులైను రిపేరు చేయించి మంచినీటి లీకేజ్ కాకుండా రిపేరు చేయించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాముడు, సచివాలయ ఇంజనీ రింగ్ అసిస్టెంట్లు పంప్ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## పొలం పిలుస్తుంది కార్యక్రమం

**మండల వ్యవసాయ అధికారి ఎం. సరస్వతి**




**కమలాపురం, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని సంబటూరు మరియు కోగటం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించిన మండల వ్యవసాయ అధికారి ఎం సరస్వతి మాట్లాడుతూ ఈ పంట నమోదు ఖరీఫ్ 2025 పంట వేసిన ప్రతి రైతు నమోదు చేసుకోవాలని తెలిపారు. కౌలు కార్డుకు అప్లై చేసుకోవడానికి అవకాశం ఉంది కనుక కౌలు రైతులు రెవెన్యూ శాఖ వారిని సంప్రదించి కౌలు కార్డుకి అప్లై చేసుకోవాల్సిందిగా తెలిపారు. క్షేత్రస్థాయిలో వేరుశనగ పంటను పరిశీలించి గింజ నాణ్యత కొరకు పంట వేసిన 40-45 రోజులకు జిప్సం ఎకరాకు 200 కేజీలు వేసుకోవాలని తెలిపారు. సంబటూ రు గ్రామంలో మినుము పంటను పరిశీలించి సూక్ష్మధోతుల్లోప నివారణకు తగు చర్యలు చేపట్టాలని రైతులకు సూచించారు ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకురాలు ప్రసన్న మరియు రైతులు పాల్గొన్నారు.

## సిపిఐ జిల్లా మహాసభలను జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు

**సిపిఐ మండల కార్యదర్శి సునీల్ కుమార్**



**కలసపాడు మేజర్‌న్యూస్:** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో బద్వేలు లో జరిగినలికడప జిల్లా మహాసభలను జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికీ హృదయ పూర్వక అభినందనలు, కృతజ్ఞతలు,తెలుపుతున్నామని కలసపాడు మండల సిపిఐ కార్యదర్శి గుడిమే సునీల్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పేద బడుగు బలహీన వర్గాల ప్రజల శ్రేయస్సు దృష్ట్యా సిపిఐ పార్టీ చేస్తున్న పోరాటంలో ప్రతి ఒక్కరూ సమాజం కోసం మానవులంతా సమానులనే నినాదం ఒక ప్రత్యేక దృష్టి తో కలసి ఉంటే కలదు సుఖం అనే మాటలోనే బడుగు జీవుల యొక్క జీవన స్థితి గతులు నేటి సమాజంలో మానవతా వాదులముగా మనమంతా ఒకటే అని అభివృద్ధి బాటలో నడవాలని పిలుపునిచ్చారు. కలసపాడు మండలం సస్యశ్యామలం కావాలంటే రాచ్చెరువును రిజర్వాయర్ గా చేస్తేనే కలసపాడు, కాశినాయన, పోరుమామిల్ల బి కోడూరు, మండలాలు సస్యశ్యామలం అవుతాయని ఆయన పేర్కొన్నారు.అదే విధంగా తడుకువాగు చెరువును పునరుద్ధరించి తడుకు చెరువు ప్రాజెక్టు ద్వారా కలసపాడు మండలాన్ని సస్యశ్యామలం చేసి అభివృద్ధి బాటలో నడిపించాలని అందుకు ప్రభుత్వ అధికారులు వెంటనే ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సునీల్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు.

## ఎక్స్ ప్రెస్ రైలును కడపలో స్టాపింగ్ కల్పించాలి

**కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌ని కలిసి ఎంపీ అవినాష్ రెడ్డి వినతి**



**పులివెందుల, మేజర్‌న్యూస్:** పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి ఢిల్లీలో కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌ని కలిసితన లేఖల ద్వారా ఈ క్రింద తెలపబడిన విషయాలు మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ విద్యార్థుల రక్షణకు, ప్రజల నిత్య ప్రయాణ సౌకర్యానికి రోడ్డు - రైలు ప్రమాద నివారణకు కడప - రాయచోటి రోడ్‌లోని ఎల్‌సి 122 వద్ద రైలు అండర్ బ్రిడ్జ్ ఆర్‌యూబిని అత్యవసరంగా నిర్మించాలని, ప్రస్తుతం తిరుపతి-షిర్డీ రైలు వారానికి ఒక్కసారే ఉంది అలాగే ప్రయాణ సమయం దాదాపు 126 గంటలు ఉంటుంది. ప్రస్తుత రైలు మల్టీ-చేంజ్ రూట్లుగా వెళ్లడం వలన ఎక్కువ సమయం, ఎక్కువ ఖర్చు అవుతుంది అని, అలా కాకుండ తిరుపతి నుండి షిర్డీకి ప్రతి రోజు నేరుగా వెళ్లే రైలు డైలీ డైరెక్ట్ ట్రైన్ ప్రారంభించాలని తద్వారా ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర భక్తులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది అని, చెన్నై- అహ్మదాబాద్ మధ్య నడిచే హంసఫర్ ఎక్స్ ప్రెస్ రైలును కడపలో స్టాపింగ్ కల్పించాలని కోరారు.

## కుచ్చుపాప గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం




**చాపాడు, మేజర్‌న్యూస్:** పొలం పిలుస్తుంది కార్యక్ర మంలో భాగంగా బుధవారం కుచ్చుపాప మరియు అనంతపురం గ్రామాలలో ఎంఏవో దేవి పద్మలత ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఇం దులో భాగంగా రైతులు నారు మడి వేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, విత్తన శుద్ధి, ఎరువుల యాజ మాన్యం గురించి రైతులకు వివరించడం జరిగింది. అదేవిధంగా కుచ్చుపాపలో ఉన్న చేపల చెరువులను మండల వ్యవసాయ అధికారి దేవి పద్మలత పరిశీలించారు. ప్రభుత్వం ద్వారా అమలు చేస్తున్న పథకాలను మరియు కార్యక్రమాలను రైతులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్ర మంలో మండల వ్యవసాయ అధికారులతో పాటు ఏఈఓ స్వప్న పాల్గొనడం జరిగింది.

# శ్రావణం శుభప్రదం..! వరలక్ష్మీ వ్రతం

## ఈనెల 25 నుండి శ్రావణమాసం ప్రారంభం



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** సకల శుభాల శ్రావణ మాసం ఈ నెల 25న ఆరంభం కానుంది. శ్రావణ మాసంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు, పవిత్రోత్సవాలు, కృష్ణాష్టమి వేడుకల నేపథ్యంలో ఆలయాల్లో భక్తుల సౌలభ్యం కోసం ఆలయ నిర్వహణ కమిటీలు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నాయి. ఈ మాసంలో ఇంటింటా శ్రావణ శోభ కనిపిస్తుంది. అయితే ఈ మాసంలో వచ్చే ప్రతి శుక్రవారానికి ఓ విశిష్టత ఉంది, అందుచేత మహిళలు ఈరోజును ఎంతో పవిత్రమైన దినంగా భావిస్తారు. నెల రోజులుగా ఆషాఢం కావడంతో ముహూర్తాలు లేవు. ఈనెల 25 నుంచి శ్రావణ మాసం ప్రారంభం కానుండడంతో మహిళలు శ్రావణ లక్ష్మీ వ్రతాలను ఆలయాల్లో భక్తిశ్రద్ధలతో చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఈనెల 26న మొదటి శుక్రవారం కావడంతో తమ ఇళ్లల్లో, ఆలయాల్లో శ్రావణ లక్ష్మికి పూజలు చేసేందుకు సర్వం సిద్ధం చేసుకుంటున్నారు.

### నోముల మాసం శ్రావణం..

పురోహితులు శ్రావణ మాసాన్ని నోముల మాసంగా అభివర్ణిస్తారు. శ్రావణంలో మంగళగౌరీ వ్రతం, వరలక్ష్మీ వ్రతాలను ఆచరిస్తారు. మంగళగౌరీ వ్రతాన్ని శ్రావణంలో వచ్చే ఏ మంగళవారమైనా చేయవచ్చు. ఈ వ్రతాన్ని యువతులు పెళ్లైన ఏడాది తరువాత ఆచరిస్తారు. వరలక్ష్మీ వ్రతాన్ని పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం రోజు జరుపుకుంటారు. ఈ వ్రతాన్ని జీవితాంతం ఆచరిస్తారు.

### ముఖ్యమైన పండగలు.

శ్రావణ మాసమంతా పండగల సందడి ఉంటుంది. ఈ నెల 26న తొలి శుక్రవారం, ఆగస్టు 1న రెండవ శుక్రవారం, ఆగస్టు 3న ఆదివారం స్నేహితుల దినోత్సవం, ఆగస్టు 8న మూడో శుక్రవారం వరలక్ష్మీ వ్రతం, ఆగస్టు 9న రాఖీ పం డగ, అదే రోజు జంధ్యాల పౌర్ణమి, ఆగస్టు 15న నాల్గవ శుక్రవారం, ఆగస్టు 16న శ్రీ కృష్ణ జన్మాష్టమి వంటి ముఖ్య మైన పండగలు శ్రావణంలో ఉన్నాయి. ఆగస్టు 22న ఐద వ శుక్రవారంతో శ్రావణ మా సం ముగుస్తుంది. శ్రావణం పూర్తయిన వెంటనే భాద్రప దం మాసం ఈ ఏడాది ఆగ స్టు 27న జరగనున్న వినా యకచవితితో ప్రారంభంకానుంది.

### శ్రావణమాసానికి అత్యంత ప్రాధాన్యం

సకల శుభాలను ఒసగే శ్రావణం జ్ఞానస్థితిని అందిస్తుంది. హరిహర భేదం లేదని నిరూపించే శ్రావణమాసంలో వైష్ణవారాధనతో పాటు మహాశివుడికి పెద్ద ఎత్తున రుద్రాభిషేకాలు నిర్వహిస్తారు. ముఖ్యంగా వివాహాది శుభకార్యాలకు శ్రావణ మాసంలో మంచి ముహూ ఉన్నాయి.

# బద్వేల్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష ఎన్నికల బరిలో.. !





కొండపల్లి చిన్న సుబ్బారావు... కె.వి సుబ్బారావు..!

బద్వేల్ మేజర్‌న్యూస్ : బద్వేల్ పట్టణంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం వర్తక సంఘం అధ్యక్ష ఎన్నికల బరిలో మాజీ అధ్యక్షుడు కొండపల్లి చిన్న సుబ్బారావు ప్రస్తుత అధ్యక్షుడు కే వి సుబ్బారావు ఇరువురు ఎన్నికలలో పోటీ చేస్తున్నట్లు ఎన్నికల అధికారులు చెన్నక్రిష్ణా శ్రీరాములు అయ్యప్ప వెంకట రమణయ్య శివ ప్రసాద్ సుబ్రహ్మణ్యం వెంకట సుబ్బారావు తెలిపారు. వివరాల్లోకెళితే స్థానిక కన్యకాపరమేశ్వరి దేవస్థానం అధ్యక్షునిగా ఉన్న కె వి సుబ్బారావు పదవీకాలం ముగియడంతో నూతన అధ్యక్షుని ఎన్నుకునేందుకు వర్తక సంఘం ఆధ్వర్యంలో జనరల్ బాడీ సమావేశాన్ని ఏర్పాటు చేసి నూతన అధ్యక్షుని ఎన్నికల ద్వారా ఎన్నుకునే విధంగా జనరల్ బాడీలో ఆర్యవైశ్య సభ్యులు తీర్మానం చేయడంతో ఆర్యవైశ్య వర్తక సంఘం ఎన్నికల ద్వారా ఎన్నుకునేందుకు ఎన్నికల అధికారులను ద్వారా నిర్వహించే ఆర్యవైశ్య వర్తక సంఘం ఆధ్వర్యంలో ఎన్నికల కమిటీని ఏర్పాటు ఎన్నికల అధికారుల పర్యవేక్షణలో అధ్యక్ష ఎన్నికలకి సంబంధించి నోటిఫికేషన్ విడుదల చేశారు. నామినేషన్ చివరి తేదీ 22 తేదీకి అధ్యక్ష పోటీలో పాల్గొనేందుకు కొండపల్లి చిన్న సుబ్బారావు కె వి సుబ్బారావు ఇద్దరు మాత్రమే నామినేషన్ వేయడంతో వారి ఇద్దరు అధ్యక్ష ఎన్నికల్లో ఉన్నారని ఎలక్షన్ అధికారులు తెలిపారు. బద్వేల్ పట్టణంలోని ఆర్యవైశ్య ఎన్నికలలో పాల్గొనేందుకు 1120సభ్యులు ఉన్నారని వారందరూ అధ్యక్ష ఎన్నికలు ఆగస్టు మూడవ తేదిన ఆర్యవైశ్య సంఘం సభ్యులు ఓటింగ్ లో పాల్గొని అధ్యక్షుని ఎన్నుకోవాలిని ఎన్నికలఅధికారులుతెలిపారు. పోలింగ్ 3వ తేదీ ఆదివారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తామని అనంతరం నాలుగు గంటలకు పోలైన ఓట్లను లెక్కించిన అనంతరం నూతన అధ్యక్షుని పేరు ప్రకటిస్తామని వారు అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఓటర్లను ఎలాంటిప్రలోభాలకు గురి చేయకూడదని ఎన్నికల అధికారులు అభ్యర్థులను ఆదేశించారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం



**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** కడప, అన్నమయ్య జిల్లాల స్వచ్ఛంద సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో జరుగుతున్న మెగా రక్త వారోత్సవాల రెండో వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా జేబీవీఎస్‌ది ప్రిజర్వర్ సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక కృష్ణాపురం కేఓఆర్‌ఎం కాలేజ్ నందు నిర్వహించిన రక్తదానం శిబిరంలో 40 మంది రక్త దాతలు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి కాలేజ్ చైర్మన్ లికితా రెడ్డి, ప్రిన్సిపాల్ లావణ్య, బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ ,ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ తులసి కృష్ణ ముఖ్య అతిథులుగా హాజరై రక్తదాతలను అభినందించారు. అనంతరం కాలేజ్ చైర్మన్ లిఖిత రెడ్డి మాట్లాడుతూ రక్తదానం అనేది పునర్జన్మనివ్వగల శక్తివంతమైన కర్తవ్యంగా ప్రతి ఒక్కరూ భావించాలని ముఖ్యంగా మహిళలు కూడా ముందుకు రావడం సమాజంలో మారుతున్న ఆలోచనలకు ప్రతిబింబం అని పేర్కొన్నారు. ప్రిన్సిపల్ లావణ్య మాట్లాడుతూ ఈ రక్తదాన శిబిరంలో మహిళా విద్యార్థులు కూడా చురుకుగా పాల్గొనడం, తాము సమాజానికి సాయం చేయగలమన్న భావనతో ముందుకు రావడం విశేషంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జేబీవీఎస్ ది ప్రిజర్వర్ సేవా సమితి వ్యవస్థాపకుడు అశోక్ మాట్లాడుతూ రక్తదానం చేయడమంటే ప్రాణదాతలుగా నిలవడం అని, ఈ వారం రోజులు నిర్వహిస్తున్న రక్త వారోత్సవాలు ఎంతో మంది జీవితాల్లో వెలుగు నింపనున్నాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలేజీ సిబ్బంది, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, విద్యార్థుల్లుల్గొన్నారు

# భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

## గండి ఆలయ ఇఓకు వినతి



**చక్రాయపేట మేజర్‌న్యూస్:** శ్రావణ మాస ఉత్సవాలకు సంబంధించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని జనసేన నేత డా.దాసరి రవిశంకర్ అన్నారు. బుధవారం గండి ఆలయంలోని సహాయ కమిషనర్ జె.వి.సుబ్బయ్య ని కలిసి విన్నవించారు. రాయలసీమ జిల్లాల్లోనే గండి దేవస్థానం ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రమని, దూర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో స్వామి వారి సన్నిధికి తరలి వస్తారన్నారు. వీరికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు. భక్తుల సౌకర్యార్థం తాగునీరు, భోజనం, వైద్య సదుపాయాలు కల్పించేందుకు దృష్టి పెట్టాలన్నారు. ఈనెల 25న శ్రావణ మాస ఉత్సవాలు వైభవంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మహబూబ్ బాషా, శివ సాయినాథ్, రామాంజీ తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి నేత సతీష్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు సరికావు



**కడప రూరల్, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీలో 25 సంవత్సరాలు కొనసాగి, గుర్తింపు పొంది, నేడు వైసీపీ వంచన చేరిన వైసీపీ నేత ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన తనయుడు లోకేష్‌లను విమర్శించడం పాలు తాగి రొమ్ము గుద్దిన చందంగా ఉందని, ఆయన విమర్శలను తీవ్రంగా ఖండిస్తున్నామని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు, కడప జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి.మాజీ ఎమ్మెల్సీ, పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జ మా రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) తీవ్రస్థాయిలో సతీష్ రెడ్డి విమర్శలను ఖండించారు. నగరంలోని ద్వారకా నగర్‌లోని శ్రీనివాసరెడ్డి నివాసంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రతి వ్యక్తికి తనకు నచ్చిన పార్టీలో ఉండే స్వేచ్ఛ ఉంటుందన్నారు. ఆ పార్టీ సిద్ధాంతాలను తెలియజేసుకోవచ్చున్నారు. అయితే సతీష్‌రెడ్డి సుదీర్ఘంగా టీడీపీలో ఉంటూ ఆ పార్టీ తరుపున పలుమార్లు పోటీ చేసేందుకు టిక్కెట్ ఇవ్వడమే కాకుండా ఎమ్మెల్సీని చేసి క్యాబినెట్ హోదా ఇవ్వడం జరిగిందని గతాన్ని వారు గుర్తు చేశారు. పులివెందులకు 500 కోట్లు ఖర్చు పెట్టి, నీరు ఇచ్చి ఎండుతున్న చీనీ రైతులను ఆదు కొన్నారని, వైఎస్ కుటుంబం చేయలేని పనిని చంద్రబాబు చేశారన్నారు. పార్టీ మారినంత మాత్రాన రాముడుగా అభివర్ణించిన వ్యక్తి రాక్షసుడు అయి పోయాడా అని వారు ప్రశ్నించారు. ఏ పార్టీలో ఉన్న వారికైనా ప్రత్యర్థులపై రాజకీయ, నిర్మాణాత్మక విమర్శలు చేయవవచ్చుగానీ వ్యక్తిగత విమర్శలు చేయరాదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన తనయుడు నారా లోకేష్‌లపై వ్యక్తిగతంగా విమర్శిస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. జగన్‌మోహన్‌రెడ్డి మెప్పుకోసం తన ఇమేజ్ తగ్గించుకోవద్దని, జిల్లా ప్రజలు దీనిని జిల్లా ప్రజలు సహించరని సతీష్‌రెడ్డి తెలుసుకోవాలన్నారు.

# బదిలీ పై వెళ్లిన సచివాలయ ఏఎన్‌ఎం లను సన్మానించిన వైద్య సిబ్బంది



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** గ్రామాలలో మంచి వైద్యం అందించి మంచి పేరు తెచ్చుకున్న ఏఎన్‌ఎంలు అని దువ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ సురేష్ బాబు, డాక్టర్ రోషిని, డాక్టర్ హేమలత లు పేర్కొన్నారు. బుధవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సచివాలయంలో పనిచేస్తున్న చిన్న సింగన పల్లె ఏఎన్‌ఎం యం. తులసి కుమారి, అన్నపు శాస్త్రి పల్లె ఏఎన్‌ఎం కె. నరసమ్మ, చల్లబసాయ పల్లె ఏఎన్‌ఎం జి. మల్లేశ్వరి, గుడిపాడు ఏఎన్‌ఎం డి.మహాదేవి, నీలాపురం ఏఎన్‌ఎం యం. అంబికా, దువ్వూరు ఏఎన్‌ఎం డి. ప్రేమ కుమారి లను ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది అందరూ కలిసి ఘనంగా సన్మానించారు. డాక్టర్లు మాట్లాడుతూ ఎక్కడ ఉద్యోగం చేసిన మంచి వైద్యం అందించి మంచి పేరు తెచ్చుకోవాలని వారు సూచించారు. దువ్వూరు మండలంలో గ్రామ సచివాలయ పరిధిలోని గ్రామాలలో మంచి సేవలందించారని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కంటి వైద్య నిపుణులు చంద్రమౌళి,ఆరోగ్య విస్తరణ అధికారి రాజగోపాల్, సూపర్వైజర్లు మేరీ సువర్ణ, శాంత కుమారి, సచివాలయ సిహెచ్వోలు, ఏఎన్‌ఎంలు , స్టాఫ్ నర్సులు, పిహెచ్సి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అరుదైన పుట్టగొడుగు.1.76 కిలోల బరువు



**వేంపల్లె మేజర్‌న్యూస్:** మండలంలోని రామిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన రైతు బోరెడ్డి నరసింహారెడ్డి పొలంలో అరుదైన పుట్టగొడుగు బయటకు వచ్చింది. దీని బరువు ఏకంగా 1 కిలో 760 గ్రాములు ఉంది. ప్రకృతి సిద్ధంగా మొలిచిన పుట్టగొడుగును చూసి గ్రామస్తులు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు.

## గండి ఆలయ హుండీల లెక్కింపు

### - దేవస్థానం అభివృద్ధికి కృషి

### - సహాయ కమిషనర్ జె.వి.సుబ్బయ్య



**చక్రాయపేట మేజర్‌న్యూస్:** గండి శ్రీవీరాంజనేయ స్వామి ఆలయ హుండీల లెక్కింపు నిర్వహించినట్లు ఆలయ సహాయ కమిషనర్ జె.వి.సుబ్బయ్య వెల్లడించారు. బుధవారం ఉదయం జిల్లా దేవాదాయశాఖ అధికారి మల్లికార్జున ప్రసాద్ సమక్షంలో ఈ హుండీల లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. ఆలయంలోని 7 శాస్వత హుండీల ద్వారా రూ. 6.55 లక్షలు నగదు, బంగారు, వెండి వస్తువులు లెక్కింపు చేశామన్నారు. అలాగే అన్నప్రసాద హుండీ ద్వారా రూ. 7.453 లు మొత్తాన్ని భక్తులు వితరణ చేసినట్లు తెలిపారు. ఆలయ అభివృద్ధికి మరింత కృషి చేస్తామని సహాయ కమిషనర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ ఛైర్మన్ వెంకటస్వామి, అర్చకులు కేసరిస్వామి, రాజాస్వామి, ఏపిజీబి సిబ్బంది, పోలీసు సిబ్బంది, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా యువనేత జన్మదిన వేడుకలు

### - మైనారిటీ కన్వీనర్, కార్యదర్శి ఆధ్వర్యంలో కేక్ కటింగ్



**వేంపల్లె మేజర్‌న్యూస్:** తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి అజ్జుగట్టు రవితేజరెడ్డి జన్మదిన వేడుకలను టిడిపి శ్రేణులు ఘనంగా నిర్వహించారు. బుధవారం టిడిపి మైనారిటీ మండల కన్వీనర్ తెలంగాణ వలి, జిల్లా మైనార్టీ కార్యదర్శి షేక్ ఫయాజ్ బాషా ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ అభిమాన యువనేత రవితేజరెడ్డి మరిన్ని జన్మదిన వేడుకలను నిర్వహించుకోవాలని, ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆ భగవంతున్ని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు పీరా సాహెబ్, హిదాయతుల్లా, కరిముల్లా, సయ్యద్, సాదక్, దర్బార్, మౌలా, ఎక్స్ ఆర్మీ శివయ్య తదితరులు పాల్గొన్నారు.

## కిరాణా షాపుల- టి కాఫీ షాపులు తనకీ



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని కిరాణా షాపులు కాఫీ టీ షాపులను మున్సిపల్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో బాగా బుధవారం మున్సిపల్ కమిషనర్ డి.రాముడు సచివాలయ శానిటరీ సెక్రటరీలతో కలిసి ఉదయం పలు టీ మరియు కాఫీ షాపులను తనిఖీ చేశారు.నాణ్యమైన ఐ.ఎస్. ఐ.మార్క్ కలిగిన టి మరియు కాఫీ పొడులనే వాడాలని షాపు యజమానులకు సూచించారు.అనంతరం కిరాణా షాపులు యందు తనకీ చేసి సింగిల్ యూస్ ప్లాస్టిక్ కవర్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఆజాద్ స్ఫూర్తితో కడప ఉక్కును సాధించుకుందాం..!

### ఆయనయువతకు రోల్ మోడల్. చంద్రశేఖర్ ఆజాద్ ను ఆదర్శంగా తీసుకొని యువత ఉద్యమించాలి. డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని.



**బద్వేల్ మేజర్‌న్యూస్:** ఆజాద్ స్ఫూర్తితో కడప ఉక్కును సాధించుకుందామని యువతకు ఆయనరోల్ మోడల్ చంద్రశేఖర్ ఆజాద్ ను ఆదర్శంగా తీసుకొని యువత ఉద్యమించాల అదేవిధంగా దేశ స్వాతంత్ర్యం కోసం చిన్న వయస్సులోనే అమరుడైన యోధుడు చంద్రశేఖర్ అజాద్ అని డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని తెలిపారు.చంద్రశేఖర్ ఆజాద్ జయంతి పురస్కరించుకొని బద్వేల్ డివైఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం బి జె ఎస్ ఆర్ జూనియర్ కాలేజీలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ. చంద్రశేఖర్ అజాద్ కు స్వతంత్ర్య కాంక్ష చిన్నప్పటి నుండి ఉన్నదని ఆయన పేరు చివర ఆజాద్ అని పెట్టుకున్నాడు అంటే దేశ స్వాతంత్ర్యం పట్ల మక్కువ ప్రేమ అర్థం అవుతుందని అన్నారు.స్వతంత్ర్య పోరాటంలో ఆజాద్ పాత్ర చిరస్మరణీయం అన్నారు.దేశం కోసం అమరైనరువంటి త్యాగధనులని కేంద్రం గుర్తించడం లేదన్నారు.చంద్రశేఖర్ అజాద్ స్ఫూర్తితో కడప ఉక్కు కోసం యువత పోరుబాట పట్టాలని పిలుపునిచ్చారు.విభజన చట్టంలో హామీ అయిన కడప ఉక్కు పట్ల కేంద్రం వివక్షత చూపుతున్నది అన్నారు.కరువు,వలసలు తో అల్లాడుతున్న రాయలసీమ కు భారీ ఉక్కు పరిశ్రమ అవసరం అన్నారు.కానీ కేంద్ర ఈ ప్రాంతంలో కడప ఉక్కు కు నిధులు కేటాయించలేదు అన్నారు.కడప ఉక్కు కోసం డిల్లీ లో కూడా డివైఎఫ్ఐ గా జంతర్ మంతర్ వద్ద ఆందోళన కూడా నిర్వహించామని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం పై ఒత్తిడి తెచ్చి కడప ఉక్కు కు నిధులు రాబట్టాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కే నాగేంద్రబాబు డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే మస్తాన్ షరీఫ్ ఎస్ కే ఆదిల్ రూరల్ అధ్యక్షులు ముడ మాల ఓబుల్ రెడ్డి కళాశాల ప్రిన్సిపాల్ శేఖర్ రెడ్డితదితరులు పాల్గొన్నారు.

## రాకపోకలకు అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టండి



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులి వెందుల మున్సిపాలిటీ పరిధి లోని ఎర్రగుడి పల్లె వంక వద్ద వాహనదారులు పాద చారులు రాకపోకలకు అంత రాయం ఏర్పకుండా చర్యలు చేపట్టాలని మున్సిపల్ కోఆప్షన్ చంద్ర మౌళి మున్సిపల్ అధికా రులకు తెలిపారు. ఈ సందర్భంగా చంద్రమౌళి మాట్లాడుతూఎర్రగుడి పల్లి లో గరండాల వంక లో కూలిన గోడ నిర్మాణం గురించి మున్సిపల్ కమిషనర్ తో కలిసి వంక ప్రాంతాన్ని పరిశీలించిన మున్సిపల్ కో ఆప్షన్ మెంబర్ దాసరి చంద్రమౌళి,రాబోయే వానాకాలం లో వర్షాలు కురిస్తే రోడ్డు పూర్తిగా కోతకు గురికావడం జరుగుతుంది కాబట్టి రాకపోకలకు అంతరాయం కలుగుతుంది,కావున గోడ నిర్మాణానికి కావలసిన అనుమతులు తీసుకొని గోడ నిర్మించవలసిందిగా కమిషనర్ ని కోరడమయినది తెలియచేయడం జరిగింది .ఈ కార్యక్రమం లో శానిటరీ సిబ్బంది పాల్గొన్నారు

## వైసిపి రాష్ట్ర కార్యదర్శి గురు మోహన్ ను ఘనంగా సన్మానించిన ఆత్మీయులు..!



**బద్వేల్ మేజర్‌న్యూస్:** బద్వేల్ పట్టణానికి చెందిన మాజీ కడప డెవల ప్మెంట్ అర్బన్ చైర్మన్ సింగసాని గురు మోహన్ కు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించారు. వైయస్సార్ సిపీ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన సింగసాని గురుమోహన్ ని బుధవారం నాడు వారి స్వగృహం లో కలసి ఘనంగా ఆయనను సత్కరించిన ఆత్మీయులుమున్సి పాలిటీ వైఎస్ఆర్ పార్టీ నాయకులు గుర్రంపాటి తిరుపాల్ రెడ్డి ఎమ్ ఆర్ ఎఫ్ రమణా రెడ్డి గుర్రంపాటి కృష్ణా రెడ్డి గుర్రంపాటి పోలిరెడ్డి తుమ్మిశెట్టి (వెంకటసుబ్బయ్య (వెంకటయ్య నగర్)మరియు 11వ వార్డ్ సుబ్బరాజ అభిమానులు కార్యకర్తలుతదితరులు ఆయనను ఘనంగా సన్మానించారు.

## రాజకీయాల అతీతంగా ధర్మపోరాటానికి సిద్ధం

### హిందూ ఐక్యవేదిక జేఏసీ పిలుపు - పార్టీలకతీతంగా వచ్చిన నాయకులు



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల పట్టణంలోని స్థానిక శ్రీకృష్ణదేవరాయ నగర్ బజారులో వెలసిన శ్రీ పోలేరమ్మ గుడి సమస్య విషయమై రాజకీయాలకతీతంగా ధర్మ పోరాటానికి అందరు సిద్ధంగా ఉండాలని హిందూ ఐక్యవేదిక జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. పట్టణంలోని స్థానిక శ్రీ అంకాలమ్మ దేవస్థానం మండపంలో గురువారం నిర్వహించిన హిందూ సంఘాలు, హిందూ ప్రముఖుల ప్రత్యేక సమావేశంలో పలువురు నాయకులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎంతో మహిమగల ప్రాచీన కాలం నుంచి కొలువైనటువంటి శ్రీ పోలేరమ్మ గుడిని తొలగించేందుకు ఒక వర్గం కుట్రలు చేస్తుందని అందుకు అనుగుణంగానే ప్రతి చిన్న విషయాన్ని వారు రాద్ధాంతం చేస్తున్నారని వివరించారు. పోలేరమ్మ తల్లిని బొడ్డు రాళ్లతో వారు పోల్చడం పై వారు తీవ్రంగా మండిపడ్డారు. గతంలో ఎన్నడూ లేని విధంగా గుడి ప్రాంగణంలో వారు నిర్మాణాలు చేపడతామని గుడికి ఇంతే ఇన్ని అడుగులే దానం ఇస్తామని పేర్కొనడం ఏమిటని వారు ప్రశ్నించారు. మనం చైతన్యవంతులం కాకపోతే వారు గుడిని కూడా కూల్చేందుకు సిద్ధపడతారని హిందువులంతా ఏకతాటిపైకి రావాలని సూచించారు. ఇక్కడ రాజకీయాలు ముఖ్యం కాదని హిందూ ధర్మం ముఖ్యమని వారి పేర్కొన్నారు. అసలు పులివెందుల పోలేరమ్మ గుడి ప్రాంగణం మొత్తం వారికి సంబంధం లేని విషయం అని ఆయనప్పటికీ అక్కడ హిందువులు పూజలు చేయకుండా అడ్డంకులు సృష్టించేందుకు కుటీల ప్రయత్నాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. గుడి ప్రాంగణంలో విరిగిపోయిన త్రిశూలాన్ని ప్రతిష్టిస్తుంటే వారు అభ్యంతరం వ్యక్తం చేయడం ఏమిటని పలువురు నాయకులు నిలదీశారు. మనం ప్రశ్నించడం మానివేస్తే ఆ వర్గం వారు మరింత అన్యాయాల దిగుతారని దీనిని దృష్టిలో ఉంచుకొని భవిష్యత్తులో రాబోయే ఏ పోరాటాలకైనా సిద్ధంగా ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమాల్లో బిజెపి రాష్ట్ర నాయకులు వంగళ శశి భూషణ్ రెడ్డి, దాసరి భాను ప్రకాష్, జై హిందుస్థాన్ పార్టీ అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి జై కృష్ణ, హిందూ ఐక్యవేదిక జేఏసీ నాయకులు కుప్పాల శ్రీనివాసరెడ్డి, సాగర్ ప్రవీణ్ రెడ్డి, బద్రీనాథ్, రాఘవరెడ్డి వివిధ పార్టీలకు చెందినటువంటి విజయ్ కుమార్ రెడ్డి, లక్ష్మయ్య, శ్రీ అంకాలమ్మ దేవస్థానం మాజీ చైర్మన్ చెన్నారెడ్డి, ప్రస్తుత చైర్మన్ బ్యాటరీ ప్రసాద్, కొంగనపల్లె మురళీమోహన్, తిరుపాల్రెడ్డి, వెలిదండ్ల హిందూ నాయకులు విశ్వరూపారెడ్డి, జగన్మోహన్ రెడ్డి, హిందూ సంఘాల నాయకులు చదలవాడ శ్రీనివాసులు, ప్రవీణ్ రెడ్డి, ఇప్పట్ల మధుసూదన్ రెడ్డి, చిక్కని హరి, దేవిరెడ్డి రామచంద్రారెడ్డి, మాజీ దేవస్థానం చైర్మన్ ఏర్వ వెంకటసుబ్బయ్య పలువురు నేతలు, పెద్ద సంఖ్యలో హిందువులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో పశువుల తోట్ల నిర్మాణంలు జరిగేనా...!

**బద్వేల్ (కాశి నాయన) మేజర్‌న్యూస్:** బద్వేల్ నియోజకవర్గంలోనికాశి నాయన మండలంలో ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో పశువుల తొట్లు నిర్మాణాలు జరిగేనా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు . మండల పరిధిలోని కత్తెరగండ్ల పంచాయతీలో చెన్నవరం గ్రామానికి చెందిన పశువుల తొట్టి ఎక్కడ కూడా నిర్మాణం చేపట్టలేదు కూటమి ప్రభుత్వం లో భాగంగా ఉపముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రతి గ్రామపంచాయతీలో ప్రతి ఊరిలో మగ జీవులు నీటి కోసం అల్లాడుతున్నాయి అనే ఉద్దేశంతో ప్రభుత్వం మంజూరు చేస్తే అధికారులు వీటిని పట్టించుకోకుండా వాళ్లకు జేబులు నింపే పనులు మాత్రమే చేస్తున్నారు కానీ ప్రభుత్వం చేపట్టే ఇలాంటి కార్యక్రమాలు పట్టించుకోవడం లేదు అని మండల ప్రజలు వాపోతున్నారు వేసవికాలం కానీ ఇతర కాలం కానీ త్రాగునీటి కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఉపాధి హామీ పథకంలో దాదాపు 40 వేల రూపాయలు ఒక తొట్టికి మంజూరు చేసి 17 పంచాయతులకు గాను 38 తొట్లు ప్రభుత్వ మంజూరు చేసింది అయినా చెన్నవరం గ్రామంలో తొట్టి ఎందుకు నిర్మించడం లేదో ప్రజలకు అర్థం కాని పరిస్థితి ఏర్పడింది రెండు నెలల క్రితం తొట్టి కోసమే గుంత తీశారు కానీ నిర్మాణం చేపట్టడం మర్చిపోయారు ప్రజలు తెలిపారు తెలుపుతున్నారు ఈ



విషయంపై ఎంతమంది అధికారులకు టెక్నికల్ అసిస్టెంట్, ఏపీవో , ఏపీడికి సమాచారం ఇచ్చిన ఫలితం శూన్యం అక్కడ నిర్మాణం ఎందుకు చేపట్టలేదు ఇందులో ఉన్న అంతర్గతం ఏమిటి దీనిపై స్పందించి జిల్లా అధికారులు సమగ్ర విచారణ జరపాలని మండల ప్రజలు కోరుతున్నారు ఈ విషయంపై టెక్నికల్ అసిస్టెంట్ విష్ణువర్ధన్ రెడ్డి వివరణ కోరగా రాజకీయ సమస్యలతో ఇక్కడ నిర్మాణం చేపట్టలేద నిసమాధా నందాట వేశాడు అని విశ్వనీయ సమాచారం.

# పిచ్చుకపై బ్రహ్మాస్త్రం తగదు



**కడప టౌన్ మేజర్‌న్యూస్:** చిన్న దర్గాల మీద పెద్ద దర్గాల మేనేజర్ ఆగడాలు తగవని కొత్త మార్కెట్ దర్గా ప్రెసిడెంట్,కస్టోడియన్ షేక్ గౌసియా తనయుడు, షేక్ ఖాదీర్ ఆవేదన వ్యక్తం చేశారు.ఆత్మహత్యా ప్రయత్నం చేసిన ఖాదీర్ రిమ్స్ లో చికిత్స తీసుకుంటున్నారు.బుధవారం ఆయన రిమ్స్ ఆసుపత్రిలో మీడియాతో మాట్లాడారు. కడప లో పెద్దమనుషుల చేత నిర్వహణ జరుగుతున్న వక్ఫ్ సంస్థ బారి నుండి చిన్నా చితక, బడుగు బలహీన వర్గం వారు నిర్వహణ చేసే వక్ఫ్ సంస్థ మీద ఆగడాలు, వక్ఫ్ బోర్డు కు ఆదాయం సమకూర్చడం కోసం దర్గా అభివృద్ధి చేయదలుచుకోవడం తాము చేసిన తప్పా అని ప్రశ్నించారు.వక్ఫ్ నందు లేని తమ సొంత దర్గా ను 2 నెలల ముందు వక్ఫ్ బోర్డు లో దర్గా వాకిఫ్ గా రిజిస్ట్రేషన్ చేయడం తన తల్లి తప్పయిందన్నారు.కొత్త మార్కెట్ దర్గా హజరత్ ఖాసీం మొహిద్దీన్ ఉరఫ్ కరీముల్లా షా ఖాద్రి దర్గా కస్టోడియన్ అయిన తన తల్లి షేక్ గౌసియా వృద్ధ వితంతు మహిళ అని తెలిపారు.వృద్ధ మహిళ పై కొంతమంది పెద్ద దర్గా శిష్యులు ఫిర్యాదు చెస్తే విచారణ జరపాల్సిన జిల్లా వక్ఫ్ అధికారులు దర్గా మేనేజర్ స్థానిక నాయకుల ఒత్తిడికి తలొగ్గారని విచారం వ్యక్తం చేశారు.ఫిర్యాదు మీద ఒకటే రోజు రెండు షోకాజ్ నోటీసులు జారీ చేసి పిచ్చుక మీద బ్రహ్మాస్త్రం ప్రయోగించారని విచారం వ్యక్తం చేశారు.ముస్లిం మహిళా విడో ,దర్గా ప్రెసిడెంట్ విధులకు ఆటంకం కలిగించడం సబబేనా అని నిలదీశారు.తన సొంత నిధులతో దర్గా అభివృద్ధి చేయడం,దర్గా లో ఆఫీస్ రూమ్ కట్టుకోవడం తప్పా అన్నారు. జిల్లా వక్ఫ్ అధికారుల అతి దూకుడు పేద వాళ్ళ మీద తగదని అన్నారు, తన ప్రాణాలకు ఏదైనా జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని ఆయన ప్రశ్నించారు.

# బీజేపీ అధ్యక్షులు పివిఎన్ మాధవ్ జిల్లా పర్యటనను జయప్రదం చేయండి



**మైదుకూరు మేజర్‌న్యూస్:** బీజేపీ నూతన రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ 27వ తేదీ కడప జిల్లా పర్యటనను జయప్రదం చేయాలని మైదుకూరు అసెంబ్లీ కో కన్వీనర్ లక్ష్మీనారాయణ రెడ్డి పిలుపు నిచ్చారు. మైదుకూరు మండల కేంద్రంలో ని భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ కార్యాలయంలో బుధవారం అసెంబ్లీ కన్వీనర్ మాచనూరు సుబ్బరాయుడు అధ్యక్షతన మైదుకూరు నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ జిల్లాల పర్యటనలో భాగంగా మొట్టమొదటిసారిగా కలి యుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి తొలి గడప దేవుని కడప మన కడప జిల్లాకు వస్తున్న సందర్భముగా జిల్లా నలుమూలల నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలివచ్చి జిల్లా పర్యటనను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి బీపీ ప్రతాప్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, బీజేపీ చాపాడు మండల అధ్యక్షులు లింగందిన్నె చిన్న గోపాల్ రెడ్డి, సుబ్బయ్య, రామకృష్ణ, అన్న పురెడ్డి శేఖర్ రెడ్డి, హరి నాథ్ రెడ్డి, చాపాడు మండల మాజీ అధ్యక్షులు బొగ్గుల చంద్రశేఖర్ రెడ్డి,మండలాల అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన మాజీ ఎమ్మెల్యే విజయమ్మ..!



**బద్వేల్ (గోపవరం) మేజర్‌న్యూస్:** బద్వేల్ నియోజకవర్గం గోపవరం మండలానికి చెందిన కాల్వపల్లి వీరారెడ్డి కుమారుడు శివారెడ్డి ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేయించుకున్నారు. సీనియర్ తెలుగుదేశం నాయకుడు కుమారుడు చికిత్స చేయించుకున్న విషయం తెలిసిన వెంటనే బద్వేల్ తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ వారిని పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు అనంతరం చికిత్స చేయించుకునేందుకు ఎక్కువ మొత్తం విధులు వేచించామని అందుకు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురయ్యామని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ కి తెలుపగా ఆమె వెంటనే ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్)కు దరఖాస్తుకు తమసిఫారసు లేఖతో ముఖ్యమంత్రి గారి వివరించి తెలుగుదేశం పార్టీకి మండలంలో తీవ్రంగా కృషిచేసి పార్టీ అభ్యున్నతి కోసం శ్రమించారని తెలపగా విజయమ్మ గారి అభ్యర్థనతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెంటనే స్పందించి పార్టీ కార్యకర్తశివారెడ్డికి 3 లక్షల రూపాయల ఎల్ వో సి చెక్కును పంపించారు. ఈ విషయాన్ని చికిత్స చేసుకున్న బాధితులకు తెలపగా బుధవారం నమస్తే అన్న సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బద్వేల్ తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో శివారెడ్డి తండ్రి వీరారెడ్డి కి మాజీ ఎమ్మెల్యే విజయమ్మ అంద జేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైయస్సార్‌సిపి విస్తృత స్థాయి సమావేశానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

### పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు అభిమా నులకు, మహిళా కార్యకర్తలకు ,కౌన్సిలర్ లకు , మాజీ కౌన్సిలర్ లకు , మాజీ డైరెక్టర్ లకు, మాజీ కార్పొరేషన్ చైర్మన్ లకు మరియు మాజీ దేవస్థాన చైర్మన్లకు , ఇప్పుడు ఉన్న చైర్మన్లకు ,మరియు కుల సంఘాల నాయకులకు అందరికీ విస్తుత సమావేశానికి కృషిచేసిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేయడం జరుగుతుందని పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా హాల్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ బుధవారం ఉదయం 09:30 నిమిషాలకు జగన్ ఆడిటోరియం, బాకరాపురం నందు వైఎస్సార్సీపీ పులివెందుల మున్సిపాలిటీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించడం జజరిగిందని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మునిసిపల్ ఇంచార్జి వైయస్ మనోహర్ రెడ్డి మరియు తొండూరు మండల ఇంచార్జి వైఎస్ మదన్ మోహన్ రెడ్డి , పులివెందుల నియోజకవర్గం వైకాపా నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని సమావేశ విజయవంతానికి కృషి చేయడం జరిగిం దన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రానున్న రోజుల్లో మన అందరికీ మంచి రోజులు రానున్నాయని వైయస్సార్సీపి పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయవలసిన బాధ్యత అందరిపై ఉందని, కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలపై ప్రజలే బుద్ధి చెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయని, 2029 లో ఎవరు ఎన్ని చెప్పినా జగన్మోహన్ రెడ్డి విజయాన్ని ఎవరు ఆపలేరని, జగన్మోహన్ రెడ్డికి రాష్ట్రవ్యాప్తంగా బ్రహ్మరథం పట్టే రోజులు అతి దగ్గరలోని ఉన్నాయని, కూటమి ప్రభుత్వానికి చరమగీతం పాడి ఇంటికి పంపించే రోజులు అది దగ్గరలో ఉన్నాయని కార్యకర్తల్లో నాయకుల్లో జగన్మోహన్ రెడ్డి భరోసా కల్పిస్తున్నారని ఎవరు అధైర్యపడవద్దు జగన్మోహన్ రెడ్డి ప్రతి కార్యకర్త నాయకుడి వెంట ఉంటాడు అని నిలుస్తారని ప్రతి ఒక్కరిలోనూ పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి ధైర్యాన్ని నింపారు.

# బూటకపు హామీలతో గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం

### చెప్పిన మాట చెప్పినట్టుగా అమలు చేసింది జగన్ రెడ్డి ప్రభుత్వం

### వైకాపా విస్తృతస్థాయి సమావేశంలో ప్రముఖులు

**పులివెందుల మేజర్‌న్యూస్:** ఎన్నికల సమయంలో బూటకపు హామీలతో కూటమి ప్రభుత్వం గద్దెనెక్కి వాటి అమలుకు సాకులు చూపుతూ ప్రజా సంక్షేమాన్ని విస్మరించడం జరుగుతుందని, మేనిఫెస్టోను భగవద్గీతగా భావించి చెప్పిన మాటను చెప్పినట్టుగా అమలు చేసింది జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వమేనని బుధవారం నిర్వహించినటువంటి వైకాపా విస్తృత సమావేశంలో ప్రముఖులు పేర్కొన్నారు. పులివెందులలోని వైయస్సార్ ఆడిటోరియం నందు మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ మరియు పట్టణ అధ్యక్షుడు గంగాధర్ రెడ్డిల ఆధ్వర్యంలో పులివెందుల మున్సిపల్ పరిధిలోని వైకాపా నాయకుల మరియు కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో వెనకడుగు వేస్తూ అందించిన పథకాలను కూడా కుంటి సాకులు చెబుతూ పేద ప్రజలకు సంక్షేమాన్ని దూరం చేస్తున్నారని అదేవిధంగా కేవలం రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని గడచిన సంవత్సరం కాలంలోనే వైకాపా ప్రభుత్వ పనితీరును మరియు కూటమి ప్రభుత్వ పనితీరును ప్రజలు పసిగట్టి ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు ఆసన్నమవుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో



మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పట్టణ అధ్యక్షులు గంగాధర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మెన్ చిన్నప్ప, నూరు భాష రాష్ట్ర అధ్యక్షులు రసూల్, వైస్ చైర్మన్ హాఫీజ్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చంద్రమౌళి, వాల్మీకి మాజీ డైరెక్టర్ నారాయణ స్వామి, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, నాయకులు బాల అశ్వర్త రెడ్డి, రమేష్ నాయుడు, వీరా రెడ్డి,నాగరాజు, సంపత్, సోఫాల వీరా, కనక, లక్ష్మి నారాయణ రెడ్డి,తులసిరామిరెడ్డి, శ్రీరామిరెడ్డి, రఘు, శ్రీనివాసులు రెడ్డి గంగన్న, రామ మూర్తి రెడ్డి, శ్రీరామ్, రమేష్, రాజేష్, చలపతి, రాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## పీ-4 ప్రోగ్రాం ముఖ్య ఉద్దేశ్యం అట్టడుగున ఉన్న పేదల సాధికారత కోసం ఏర్పాటు..!

### బద్వేల్ మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి...




పీ-4 ప్రోగ్రాం ముఖ్య ఉద్దేశ్యం అట్టడుగున ఉన్న పేదల సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిందని బద్వేల్ మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి తెలిపారు. బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోపి4 పైన వార్డ్ గ్రామసభల సందర్భంగా బుధవారం మడకలవారిపల్లె మరియు ఆంజ నేయ నగర్ లో పీ 4 పైన వార్డ్ సభలు నిర్వహించడం జరిగినది ఆయన తెలి పారు. ఈ సందర్భంగా కమీషనర్ నరసింహ రెడ్డి మాట్లా డుతూ పీ-4 ప్రోగ్రాం ముఖ్య ఉద్దేశ్యం అట్టడుగున ఉన్న పేదల సాధికారత కోసం వారిని ఆదాయ మార్గంలో నడిపించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కార్య క్రమన్నారు. ఈ గ్రామసభల ద్వారా ప్రజల సమస్యలను పరిశీలించి సత్వరమే పరిష్కరించేందుకు వీలవుతుం దన్నారు.సంపద అధిక ంగాఉన్న ఫ్యామిలీలు అట్టడుగున ఉన్న ఫ్యామిలీలకు అన్ని విధాల సపోర్టుగా నిలబ డటమే అని పి4 కిఅర్హత కలిగి అర్హుల లిస్ట్ లో లేకుంటే నమోదు చేసు కొనుటకు సచివాలయం సిబ్బందిని సంప్రదించి నమోదు చేసుకో వచ్చు అన ర్హులు ఎవరైనా ఉంటే జాబితానుండి తొలగించుకోవ చ్చున న్నారు ఈ కార్య క్రమంలో ప్రజా ప్రతినిధులు మునిసిపల్ కమీషనర్ ,మునిసి పల్ మేనే జర్, సచివాలయం సిబ్బంది, మెప్మా సిబ్బంది మరియు ప్రజలు హాజరయ్యారు.

## సీసీ రోడ్డు నిర్మాణం ప్రారంభం

### సర్పంచ్ బండి నాగేంద్ర



**మైదుకూరు మేజర్‌న్యూస్:** తిప్పిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ నిధుల నుండి మంజూరైన 2 లక్షల రూపాయలతో సీసీ రోడ్డును తిప్పిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ బండి నాగేంద్ర బుధవారం టెంకాయ కొట్టి ప్రారంభిం చారు. తిప్పిరెడ్డిపల్లి పంచాయతీలోని ప్రకాష్ నగర్లో గల చర్చికి ఆ గ్రామ ప్రజలు రావాలంటే ఎంతో ఇబ్బందిగా ఉందని సర్పంచ్ దృష్టికి తీసుకురాగా సర్ప ంచ్ వెంటనే స్పందించి ఆ గ్రామంలో సిమెంట్ రోడ్డు వేయడం జరిగి ందని.ఈ సిమెంట్ రోడ్డు వేయ డంతో మా భాదలు తీరాయని అక్కడకు వ చ్చే వారితో పాటు చర్చి ఫాదర్ మరియు గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు

## మాజీ ఎమ్మెల్యే విజయమ్మ చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



**కలసపాడు మేజర్‌న్యూస్:** మాజీ ఎమ్మెల్యే విజయమ్మ చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు ను పంపిణీ చేయడం జరిగింది. బుధవారం కలసపాడు మండలంలోని కలసపాడు గ్రామానికి చెందినక టీ సతీష్ కుమార్ రెడ్డికి 43 వేల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా విజయమ్మ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా బద్వేల్ నియోజకవర్గం లోని ఎంతోమందికి వైద్య నిత్య రిలీఫ్ ఫండ్ చాలావరకు సద్వినియోగ పడిందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కలసపాడు మండలం తెలుగుదేశం నాయకులు, దాధన భూపాల్ రెడ్డి, బుస్కె శ్రావణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

## ఫాదర్ కొత్తపల్లి సామేలు జయంతి సందర్భంగా విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ




**కలసపాడు మేజర్‌న్యూస్:** ప్రఖ్యాత సామాజిక సేవకుడు, విద్యాభివృద్ధికి నిక్షిప్తమైన త్యాగస్వరూపుడు ఫాదర్ కొత్తపల్లి సామేలు జయంతిని పురస్కరించుకుని, ఆయన ఆశయాలను స్మరించుకుంటూ ఫాదర్ కొత్తపల్లి మనోహర్ స్ఫూర్తిదాయకంగా ఓ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాశినాయన మండలం కొండపేట గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు తిథి భోజనం ఏర్పాటుతోపాటు,నోటు పుస్తకాలు పెన్నులు పెన్సిల్ మరియు ఇతర విద్యా సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి శ్రీమతి నిర్మల హాజరై, విద్యార్థులను ఆశీర్వదించారు. ప్రధానోపాధ్యాయులు శోభన్ కుమార్ ఫాదర్ సామేలు సేవా ప్రస్థానాన్ని గుర్తు చేసుకుంటూ విద్యార్థుల్లో సేవా భావం, పట్టుదల, ప్రజాహితం పట్ల చైతన్యం కలిగించేలా ఈ కార్యక్రమం సాగింది. కార్యక్రమ ముగింపున ఫాదర్ మనోహర్ మాట్లాడుతూ "విద్యారంగాన్ని సమాజ మార్పు సాధనంగా చూసిన ఫాదర్ సామేలు ఆశయాలను పాఠశాలల ద్వారా అందించాలనే నిశ్చయంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టాం. ఇది కేవలం జయంతి వేడుక మాత్రమే కాక, ఒక నూతన బోధన, స్ఫూర్తి కార్యక్రమంగా చూడాలి" అన్నారు. ఫాదర్ సామేలు సేవా మార్గం యువతకు ప్రేరణగా నిలుస్తుంది. విద్యా సమగ్రతే సమాజ అభివృద్ధికి మార్గం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఆనందాన్ని, కృతజ్ఞతను నింపింది. స్థానిక ప్రజల ప్రశంసలు అందుకుంది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు ఖాజా హుస్సేన్, గురయ్య, రిటైర్డ్ ఉద్యోగి కొత్తపల్లి మరియన్న, చిరంజీవి మహేష్ అశోక్ విభిన్న ప్రతిభావంతుల ఉపాధ్యాయుడు కొత్తపల్లి రమేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన జిల్లాలు ఏర్పాటు చేసిన తరుణంలో ప్రొద్దుటూరుకు ప్రాధాన్యత ఇవ్వాలి

### - మాజీ ఎమ్మెల్యే లింగారెడ్డి




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం నూతన జిల్లాలు ఏర్పాటు చేసిన తరుణంలో ప్రొద్దుటూరుకు ప్రాధాన్యత ఇవ్వాలని తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు, ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే మల్లెల లింగారెడ్డి కోరారు. బుధవారం ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ గత ప్రభుత్వం నూతన జిల్లాల ఏర్పాటు సమయంలో ప్రొద్దుటూరు ను పరిగణలోకి తీసుకోలేదని, ప్రస్తుత ప్రభుత్వం జిల్లాల ఏర్పాటు చేస్తే జిల్లాకు అన్ని అర్హతలున్న ప్రొద్దుటూరు ను పరిగణలోకి తీసుకోవాలని కోరారు. అదేవిధంగా ప్రొద్దుటూరు జనాభా దృష్ట్యా రెండు తహసీల్దార్ కార్యాలయాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం వుందన్నారు. గత ప్రభుత్వం వారి స్వలాభం కోసం పులివెందుల, బద్వేలు రెవిన్యూ డివిజన్లు ఏర్పాటు చేసిందే కానీ ఈ విషయం పరిగణలోకి తీసుకోలేదని, ప్రొద్దుటూరు, కడప వంటి పెద్ద పట్టణాలలో రెండు తహసీల్దార్ కార్యాలయాలు వుండాలని సూచించారు. అదే విధంగా విజయవాడ నుండి బెంగళూరు కు ప్రొద్దుటూరు మీదుగా రైలు సౌకర్యం కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

## వేరుశెనగ విత్తనాల పంపిణీ

### తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి, మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని తాళ్లమాపురం గ్రామ సచివాలయం నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ శాఖ మరియు జాతీయ ఆహార భద్రత మిషన్ పథకం ద్వారా ప్రొద్దుటూరు ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ రైతు సంఘం ద్వారా ఆహారం మరియు పోషకాల భద్రత (ఎన్ఎఫ్ఎస్ఎం) మరియు వంట నూనెలు, నూనె గింజలు జాతీయ పథకం - 2025-26 లో భాగంగా రైతులకు వేరుశెనగ విత్తనాలను (టిసిజిఎస్1694) ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో కడప జిల్లా జాయింట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ చంద్రానాయక్,ఏడిలు అనిత ,అశోక్, ఏఓలు వరహరి, లక్ష్మణ్, సుస్థిరసుస్థి వ్యవసాయ కేంద్ర స్టేట్ కో ఆర్డినేటర్ ఆదినారాయణ, ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమి టెడ్ సీ ఈవో పవన్ కుమార్ మరియు వ్యవసాయ సహాయకులు ,రైతులు పాల్గొన్నారు.

## ప్రజల వద్దకు వెళ్లి బాబు మోసాలను ఎండగడదాం

### బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమంలో కన్వీనర్ సాంబ శివారెడ్డి, జడ్పీటీసీ బయపు రెడ్డి,ఎంపీపీ వెంకట నారాయణ



**వేముల మేజర్‌న్యూస్:** ప్రజల వద్దకు వెళ్లి బాబు మోసాలను ఎండగడదాం అని ఎన్నికల ప్రచారం లో అమలు చేయలేని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారని,అధికారం లోకి వచ్చాక ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని వైఎస్ఆర్సీపీ వేముల మండలం కన్వీనర్ నాగెళ్ళ సాంబ శివ రెడ్డి,వేముల జడ్పీటీసీ కోకటం వెంకటబయపురెడ్డి,వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ పేర్కొన్నారు.బుదవారం ఉదయం వేముల మండలం లోని స్థానిక వేముల లలో చంద్రబాబు మ్యానిఫెస్టో గుర్తు చేస్తూ బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం ను కార్యక్రమం వేముల మండలం కన్వీనర్ నాగెళ్ళ సాంబ శివ రెడ్డి ఆద్వర్యం లో నిర్వహించారు.ఈ కార్యక్రమం లో భాగం గా వేముల మండలం కన్వీనర్ నాగెళ్ళ సాంబ శివ రెడ్డి,వేముల జడ్పీటీసీ కోకటం వెంకటబయపురెడ్డి,వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకటనారాయణ,కడప జిల్లా యువజన విభాగం కార్యనిర్వాహక సభ్యులు చల్లా సునీల్ కుమార్ మాట్లాడుతూ గత ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు నాయుడు అమలు సాధ్యం కాని హామీలు ఇచ్చి అధికారం లోకి వచ్చిన తరువాత హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారు అని,కావున ప్రజల తరుపున ఈ ప్రభుత్వం ను ఎండకట్టాలి అని వారు పిలుపును ఇచ్చారు.ముఖ్యం గా సూపర్ సిక్స్ లు అని చెప్పి ఓట్లు వేయించుకొని ప్రజలను మోసం చేశారు అని,50 సంవత్సరాలు దాటిన మహిళలకు పెన్షన్ ఇస్తామని ఇవ్వ కుండా మోసం చేశారని, ఆడబిడ్డ నిధి ద్వారా 18 ఏళ్ల దాటిన ప్రతి మహిళకు నెలకు 1500 ఇస్తామని ఇవ్వకుండా ధగా చేశారు అని, తల్లికి వందనం లో మెలిక పెట్టి అరకొర ఇచ్చి చేతులు ఎత్తేశారు అని,అలాగే రైతులకు అన్నదాత సుఖీభవ ఇవ్వకుండా సంవత్సర కాలం కాలయాపన చేశారు అని, వైసీపీ హయాంలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు వల్ల పేదలు, మధ్యతరగతి వర్గాలకు కలిగిన ప్రయోజనాలను ప్రజలకు కార్యకర్తలు ఇంటి ఇంటికి పోయి వివరించాలని అన్నారు. ఎన్నికల ముందు సూపర్ సిక్స్ అని దాదాపు 150 పథకాలు ఇస్తానని ప్రజలను భ్రమల్లోకి తీసుకెళ్లి ఎన్నికలు ముగిసిన వెంటనే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదని పథకాలు అమలు చేయలేమని చేతులెత్తేశారన్నారు.ఏడాది గడిచినప్పటికి నిరుద్యోగ భృతి, మహిళలకు ఉచిత బస్సు,అన్నదాత సుఖీభవ హామీలను అమలు చేయకుండా అందరిని మోసం చేశారాని,జగన్మోహన్ రెడ్డి పాలనలో ఇంటింటికి సంక్షేమం అందించారని నేడు ప్రభుత్వ పథకాలు అందక అవస్థలుపడుతున్నారని తెలిపారు.అనంతరం బాబు షూరిటీ మోసం గ్యారంటీ( చంద్ర బాబు మ్యానిఫెస్టో ను గుర్తు చేస్తూ)పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమం లో వైస్ ఎంపీపీ నరసింహ రెడ్డి,మల్ రెడ్డి,మాజీ సొసైటీ అధ్యక్షుడు గంగిరెడ్డి,కో ఆప్షన్ మండి మా పీరా,యువజన విభాగం కార్యనిర్వాహక సభ్యులు చల్లా సునీల్ కుమార్, ఎంపీటీసీ రామ చంద్ర రెడ్డి,వెంకట రమి రెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి,సర్పంచ్ లు అర్జున్, రంగనాథము, రామ సుబ్బారెడ్డి,బస్ సుబ్బారెడ్డి, పోరెడ్డి సుబ్బారెడ్డి,యువ నాయకులు రామిరెడ్డి ప్రవీణ్ కుమార్ రెడ్డి,లక్ష్మణ,మాజీ సర్పంచ్ నారాయణ రెడ్డి,లక్ష్మీరెడ్డి, ఈ సి మహేశ్వర్ రెడ్డి, శ్రీధర్, సదా శివ రెడ్డి,శివారెడ్డి, నాగప్ప,భాస్కర్ రెడ్డి, ఇమామ్ భాష,చంద్ర రెడ్డి,నాగేష్,గౌస్ పీరా,నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ప్రజలను మోసగించిన చంద్రబాబు

## కమలాపురం వైసీపీ ఇంచార్జి నరేన్ రెడ్డి

**చెన్నూరు మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయకుండా సీఎం చంద్రబాబు ప్రజలను మోసం చేశారని వైసీపీ కమలాపురం నియోజకవర్గ ఇంచార్జి పోచంరెడ్డి నరేన్ రామాంజుల రెడ్డి ఆరోపించారు.మండలంలోని కొండపేటలో బుధవారం నిర్వహించిన బాబు షూరిటీ మోసం గ్యారంటీ రీకాలింగ్ బాబు కరపత్రాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని వైసీపీ హయాంలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు వల్ల పేదలు, మధ్యతరగతి వర్గాలకు కలిగిన ప్రయోజనాలను ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా నరేన్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు సూపర్ సిక్స్ అని దాదాపు 150 పథకాలు ఇస్తానని ప్రజలను భ్రమల్లోకి తీసుకెళ్లి ఎన్నికలు ముగిసిన వెంటనే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదని పథకాలు అమలు చేయలేమని చేతులెత్తేశారన్నారు.ఏడాది గడిచినప్పటికి నిరుద్యోగ భృతి, మహిళలకు ఉచిత బస్సు,అన్నదాత సుఖీభవ హామీలను అమలు చేయకుండా అందరిని మోసం చేశారాని వివరించారు.జగన్మోహన్ రెడ్డి పాలనలో ఇంటింటికి సంక్షేమం అందించారని నేడు ప్రభుత్వ పథకాలు అందక అవస్థలుపడుతున్నామని పలువురు వృద్ధులు ఆవేదన వ్యక్తం చేశారు.వైసీపీ ప్రభుత్వ పాలనకు కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వ్యత్యాసాన్ని ప్రజలు తెలుసుకోవాలన్నారు.ఈ



సందర్భంగా కొండపేట వైసీపీ నాయకులు నరేన్ రెడ్డికి ఘన స్వాగతం పలికి సత్కరించారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ జి. ఎన్ భాస్కర్ రెడ్డి, మాసిమబాబు, ఎంపీపి చీర్ల సురేష్ యాదవ్,దిలీప్ రెడ్డి,సర్పంచ్ తుంగా చంద్ర యాదవ్,ఎంపీటీసీ నాగిరెడ్డి, నిరంజన్ రెడ్డి, మహిళా నాయకురాలు భాగ్యమ్మ, నాయకులు సొంట్టం నారాయణరెడ్డి, భాస్కర్ రెడ్డి సుబ్బారెడ్డి, రవీంద్రారెడ్డి, కార్తీక్ రెడ్డి,రామ సుబ్బారెడ్డి, శ్రీనివాసుల రెడ్డి, దేవగుడి భాస్కర్ రెడ్డి, టి.ఎన్.చంద్రా రెడ్డి, పందు,చంద్ర మైనార్టీ నాయకులు అన్వర్,హస్రత్, వారిష్,జుమన్,కొండపేట నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నీతి వాఖ్యలు చేయడం రాచమల్లు శివప్రసాద్ రెడ్డికి తగదు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** నీతి వాఖ్యలు చేయడం ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డికి తగదని టిడిపి నాయకులు డాక్టర్ జి.వి. ప్రవీణ్ కుమార్ రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక టిబి రోడ్డు లోని ఆయన కార్యాలయంలో విలేఖరుల సమావే శంలో మాట్లాడుతూ ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతు‌న్న నీతి వ్యాఖ్యలు చూస్తే ఆయన అంతకు ఆయన అలా ఊహించుకొని అబద్ధాలు చెబుతున్నాడని విమర్శించారు. గతంలో తమ ఇంటి పైకి వారి పార్టీ కౌన్సిలర్లను, నాయకులను పంపించి మీద దాడి చేయించి, అతను వేయించుకున్న కొందరు పోలీసు అధికారులతో కలిసి తనపై 307 కేసు పెట్టించి జైలుకు పంపించిన విషయం గుర్తు లేదా అని ప్రశ్నించారు. తనపై తప్పుడు కేసు పెట్టి త తండ్రిని కూడా ఆ కేసులో ఇన్వాల్వ్మెంట్ చేసి ప్రస్తుతం ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటం సరికాదన్నారు. ఎంపీ మిథున్ రెడ్డిని అరెస్ట్ చేయడం అక్రమమా లేదా సక్రమమా, అదేవిధంగా తనను అరెస్టు చేయడం అక్రమమా లేక సక్రమమా అని చర్చించడానికి శివాలయం సెంటర్ కి రావాలని సవాల్ చేశారు. శివాలయం సెంటర్ కు రాలేదంటే తన పైన పెట్టిన కేసులు అక్రమమేనన్నారు. ఈసారి నుంచి తాను పెట్టబోయే ప్రతి విలేఖరుల సమావేశంలో అతను చెప్పిన ఒక అబద్ధం పైన మాట్లాడుతానని, 2009లో తెలుగుదేశం పార్టీలో నందమూరి హరికృష్ణ, మాజీ ఎమ్మెల్యే మల్లెల లింగారెడ్డి సమక్షంలో చేరిన సందర్భంలో లింగారెడ్డి అయినా పార్టీ మారుతాడేమో గానీ తాను మాత్రం తెలుగుదేశం పార్టీ వీడనని, తాను చచ్చిపోయిన తెలుగుదేశం పార్టీ మారనని, నేను చచ్చిపోయినా తెలుగుదేశం పార్టీ జెండా కప్పాలని చెప్పింది మరిచావా అని ప్రశ్నించారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ అంటే పేదల ఆరోగ్యానికి రక్షణ కవచం లాంటిది..!

### మాజీ ఎమ్మెల్యే విజయమ్మ



**బద్వేల్ మేజర్‌న్యూస్:** సీఎం రిలీఫ్ ఫండ్ అంటే పేదల ఆరోగ్యానికి రక్షణ కవచం లాంటిదిఅనిమాజీ ఎమ్మెల్యే విజయమ్మ..20, లక్షల23, వేల326 రూపాయల విలువైన చెక్కులను గురువారం స్థానిక టిడిపి పార్టీ కార్యాలయం నందు బాధితులకు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనారోగ్యం వల్ల ఆర్థికంగా ఇబ్బందులకు గురి కాకూడదని సదుద్దేశంతో పేద ప్రజలను సీఎం ఆర్ఎఫ్ ద్వారా ఆదుకుంటు న్నారన్నారు.తెలుగుదేశం పార్టీ, బద్వేల్ నియోజకవర్గ పరిధిలోని పలువురికి తెలుగుదేశం కార్యాలయంలో మంగళవారం నాడు జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే విజయమ్మ గారు ముఖ్యమంత్రి సహాయ నిధి ( సీఎం రిలీఫ్ ఫండ్) నుంచి 20,22,326 లక్షల రూపాయల విలువైన చెక్కులను లబ్ధిదారులకు స్వచ్ఛందంగా అందజేశారు. మాజీ ఎమ్మెల్యేవిజయమ్మ వివరిస్తూ ముఖ్య మంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సాయం అందిచి సహకా లంలో ఆశ్రయ, విద్య, వైద్యం, వృద్ధాప్య ఆసక్తులు వంటి అత్యవసర జీవోపాధిలను ఎదుర్కొనే పరిస్థతల్లో లేని సామాన్య కుటుంబాలకు ఊరట కల్పిస్తుం దన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ చక్రం అందజేశారు ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయ కులు కార్యకర్తలు బాదిత కుటుంబాలు తదితరులు పాల్గొన్నారు

## సతీష్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకోవాలి



**పులివెందుల మేజర్‌న్యూస్:** వైసీపీ నేత సతీష్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకోవాలి ఇష్టాను సారంగా మాట్లాడితే తీవ్ర పరిణా మాలు ఉంటాయి బిటెక్ రవి ధ్వజమెత్తారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేల్పులలో కాల్పులు జరిపినప్పుడు వైస్సార్ కాల్పులు పెట్టింది మర్చిపోయావా ఈరోజుకు కూడా ఆ కేసు గురించి కోర్టుల చుట్టూ తిరుగుతున్నాం. ఆరోజు వైస్సార్ రాక్షసుడు ఈరోజు రాముడు అయ్యాడా నీకు సతీష్ రెడ్డి,నీకు పార్టీ ఐదు సార్లు టికెట్ ఇచ్చింది ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ చేసి డిప్యూటీ చైర్మన్ ను చేసింది నువ్వు ఐదు సార్లు పోటీ చేస్తే ప్రతిసారి వాళ్ళకు మెజార్టీ పెరుగుతూనే ఉంది.ఒక్కసారి అంటే ఒక్కసారి కూడా మెజార్టీ తగ్గలేదు కాబట్టే పార్టీ కూడా ఆలోచన చేస్తుంది అందులో భాగంగానే ని పని తీరు బాగా లేదు అని ఆనాడు లోకేష్ అందరి ముందరే చెప్పాడు.చంద్రబాబు పులివెందులకి నీరు తీసుకువచ్చినప్పుడు నువ్వు చంద్రబాబు కి అందరి సమక్షంలో పాదాభివందనం చేసి రక్తం పారించిన గడ్డ మీద నీళ్లు పారించిన ఘనత చంద్రబాబు ని పొగడలేదా .పులివెందుల పూల అంగళ్ల దగ్గర చర్చా రచ్చ అని వైసీపీ నాయకులను ,కార్యకర్తలను పిలిచి పారిపోయావు ఆరోజు నువ్వు ఇంచార్జ్ గా ఉన్నావ్ ని మాట కాదనలేక మేము పోయాము ఆ కేసులో కార్యకర్తలు, నాయకులు ఇబ్బందులు పడ్డారు నన్ను కేసులోనే గత ప్రభుత్వంలో చెన్నై ఎయిర్ పోర్టులో అరెస్ట్ చేశారు అది నీ చరిత్ర సతీష్ రెడ్డి,ఇదే అవినాష్ రెడ్డిని గతంలో పులివెందుల పూల అంగళ్ల వద్ద ఎవరికో పుట్టిన బిడ్డ నా బిడ్డా అనే మాట అనలేదా గతం మర్చిపోయావా సతీష్ రెడ్డి జగన్ మెప్పు కోసం భజన చేస్తు న్నావు చేసుకో అంతేగాని ని ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదు, నారా లోకేష్ గురించి మాట్లాడే స్థాయి నిది కాదు సతీష్ రెడ్డి తెలుగుదేశం పార్టీ వల్లే నువ్వు ఈ స్థాయిలో ఉన్నావ్ పదవుల కోసం,టికెట్ కోసం పార్టీలో కొనసాగవు పార్టీ ఓడిపోయిన తర్వాత నువ్వు బయటకు వెళ్ళా వు పార్టీ నచ్చకుంటే ఆరోజే వెళ్ళి ఉండాల్సింది పదవులు అనుభవించి ఈ రోజు ని ఇష్టానుసారంగా మాట్లాడుతున్నావ్ చంద్రబాబు మీద లోకేష్ మీ దని ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.

## ఆషాడమాసం చివరిఉత్సవం లోభాగంగా

### ప్రత్యేక అలంకరణలో దుర్గాదేవి..!



**బద్వేల్ మేజర్‌న్యూస్:** బద్వేల్ పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఆవరణ నందు వెలిసి ఉన్న శ్రీ దుర్గాదేవి దేవస్థానములో ఆషాడ మాసం ఏ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకుడు ప్రదీప్ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి పూజా కార్యక్రమంనిర్వహించారు. అనంతరం అమ్మవారిని దర్శించుకు నేందుకు భక్తుల దర్శనంకొరకు ప్రత్యేక ముగా అలంకరిచారు . ఆషాడ మాసం చివరి కావడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొ ని అమ్మవారికి కయాకర్పూర్ అర్పించి తమ నామ గోత్రాలతో ప్రత్యేక పూజలు చేయించు కున్నారు అనంతరం స్వామివారిని దర్శించుకునే భక్తులకు ఆలయాభివృద్ధి కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలు అందజేసారు.

## స్పందించిన విద్యుత్ అధికారులు

**తోలగంగనపల్లి లో విద్యుత్ స్తంభం ఏర్పాటు**
**నేటి దినపత్రిక సూర్య కు స్పందన..**



**వల్లూరు మేజర్‌న్యూస్:** ఎట్టకేలకు విద్యుత్ శాఖ అధికారులు స్పందించారు వల్లూరు మండల పరిధిలోని తోలగంగ నపల్లి లో ఒరిగిపోయిన పాత విద్యుత్ స్తంభా న్ని తొలగించి కొత్త స్తంభాన్ని ఏర్పా టు చేశారు, వాలిన విద్యుత్ స్తంభంతో పొంచి ఉన్న ప్రమాదం"అని శీర్షిక నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమైంది ఈ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు వెళ్లే సందులో విద్యుత్ స్తంభం ఒకవైపుకు ఒరిగి ప్రమాదకరంగా మారింది ఆ స్తంభం ఎప్పుడు పడిపోతుందనే ఆందోళనలో విద్యా ర్థులు ఆ కాలని ప్రజలు ఉన్నారు, విద్యుత్ శాఖ ఏఈ లావణ్య చొరవతో పాత స్తంభాన్ని తీసివేసి కొత్త విద్యుత్ స్తంభం ఏర్పాటు చేయడంతో ఆ గ్రామ కాలని ప్రజలు హర్షంవ్యక్తం చేస్తు న్నారు, ఇంకా మండలంలో ఇలాంటి ప్రమాదకరమైన విద్యుత్ స్తంభాలను తొలగించి కొత్త స్తంభాలను ఏర్పాటు చేయాలని ఆయా గ్రామ ప్రజలు కోరుతున్నారు, మండల పరిధిలో ప్రమాదకరమైన స్తంభాలను లేకుండా తీసివేసి కొత్త స్తంభాలను వేస్తున్నామని విద్యుత్ అధికారులు తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డిని రెడ్యం సోదరులు సన్మానం

**- వై.యస్.ఆర్ సిపి రాష్ట్ర కార్యదర్శి గా తన నియకమనికి సకరించినమాజీ ఎమ్మెల్యే**
**- వైకాపా రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకట సుబ్బారెడ్డి**



**దువ్వూరు, మేజర్‌న్యూస్:** మైదుకూరు మాజీ శాసనసభ్యులు శెట్టిపల్లె రఘురామిరెడ్డిని ప్రొద్దుటూరు లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు,శాలువతో సత్కరించిన వై.యస్.ఆర్.సిపి రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకట సుబ్బారెడ్డి,కె.సి.కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ రెడ్యం చంద్ర శేఖర్ రెడ్డి. ఈ సందర్భంగా రెడ్యం వెంకసుబ్బారెడ్డి మాట్లాడుతూ తన పై నమ్మకంతో నాకు ఈ పదవి అప్పగించిన మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డికి నా హృదయపూర్వక ధన్యవాదాలు.అలాగే పార్టీ కోసం నా శయ శక్తులు శ్రమించి కష్టపడి పార్టీకి సేవలు అందిస్తాను అని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఖాజీపేట మండల కన్వీనర్ మురళీమోహన్ రెడ్డి,జిల్లా కార్యదర్శి పి.వి రాఘవరెడ్డి,కె.సి.కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ మాజీ చైర్మన్ డి.యల్.శ్రీనివాసులురెడ్డి,మండల నాయకులు శెట్టిపల్లె సిద్దారెడ్డి ,జిల్లా బి.సి.సెల్ కార్యదర్శి బత్తల సుబ్బారాయుడు,మండల నాయకులు మల్లె ఓబయ్య యాదవ్, ముత్తూరు రమణ, ఏటూరు సర్పంచ్ చినరెడ్డి ,చెమ్ముళ్లపల్లి సర్పంచ్ బుజ్జి మీడితురు సర్పంచ్ చంద్ర వెంకటయ్యా , సుబ్బారాయుడు యాదవ్,మాజీ సర్పంచ్ రాజగోపాల్ రెడ్డి,మద్దిక నాగేశ్వర్ రెడ్డి,రెడ్యం నాగేశ్వర్ రెడ్డి,ఇండ్ల వెంకట రెడ్డి,తిప్పాయపల్లె సుబ్బరెడ్డి, వేమారెడ్డి,కాటయ్య గారి నాగసుబ్బారెడ్డి,సుబ్బారాయుడు,చిన్న మరియు మండల నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

సూర్య
www.suryaa.com
KADAPA కడప జిల్లా
24 - 07- 2025 గురువారం

## స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులు




**వేంపల్లె మేజర్‌న్యూస్:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వాతంత్ర్య సమరయోధులైన బాల గంగాధర్ తిలక్, చంద్రశేఖర్ ఆజాద్ లకు ఘన నివాళులు అర్పించారు. బుధవారం ఆ కళాశాల ఎన్ఎస్ఎస్, చరిత్ర శాఖల ఆధ్వర్యంలో వీరి చిత్రపటాలకు అధ్యాపకులు పూలమాలతో నివాళు లర్పించారు. అనంతరం దేశానికి వీరి సేవల పట్ల అవగాహన కల్పిస్తూ కొనియాడారు. స్వాతంత్ర్యం సమరయోధుల త్యాగల వల్లే స్వతంత్ర ఫలాలను అనుభవిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి ప్రిన్సిపాల్ డా. సతీష్, ఎన్ఎస్ఎస్ అధికారి డా. ఓబుల్ రెడ్డి, చరిత్ర అధ్యాపకుడు బాలకొండ గంగాధర్, అధ్యాపకులు డా. మల్లేశ్వరమ్మ, ప్రసాద్, తదితర అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## బదిలీ పై వెళ్లిన ఉద్యోగులకు సన్మానం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని కల్లూరు గ్రామ సచివాలయ పరిధిలో ఇటీవల బదిలీపై వెళ్లిన గ్రామ సచివాలయానికి ఉద్యోగస్తులకు బుధవారం వీడ్కోలు సభ ఏర్పాటు చేశారు. బదిలీపై వెళ్లిన వారందరికీ సన్మానం నిర్వహించారు. బదిలీపై వెళ్లిన వారిలో మహిళా పోలీస్ గురు జ్యోతి, సర్వేయర్ ముఖేష్, డిజిటల్ అసిస్టెంట్ యోగానంద రెడ్డి, వెల్ఫేర్ అసిస్టెంట్ పవన్, ఏఎన్ఎం మేరీ లు వున్నారు. ఈ సభకు ముఖ్య అతిథిగా సర్పంచ్ వల్లూరు శివలక్ష్మి, వైస్ ఎంపీపీ రెడ్డమ్మ, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు నాగేంద్ర రెడ్డి, పంచాయతీ కార్యదర్శి, విఆర్వోలు పాల్గొని సన్మానం నిర్వహించారు.

## ఉత్పత్తిదారుల సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాలు



**వేముల మేజర్‌న్యూస్:** వేముల మండలం లోని మహిళా రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాలు అనుసంధానం చేయు కార్యక్రమాన్ని ప్రారంభిం చినట్టు వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ ఆంజనే యులు బుధవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానిక యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి సహకారంతో శ్రీ దుర్గా మహిళా రైతు ఉత్పత్తిదారుల సంఘం కి 3 లక్షల రూపాయల రుణ మంజూరు పత్రం ను వారు బ్యాంక్ సిబ్బంది తో కలసి అందజేశారు. యూనియన్ బ్యాంక్ మేనేజర్ నాగిరెడ్డి మాట్లాడుతూ యఫ్ పి జీ లు తీసుకున్న రుణాలను సక్రమంగా చెల్లించడం ద్వారా మరిన్ని రుణాలను అందజేయడానికి బ్యాంకు సహకరిస్తుందని సంఘాలకు సూచించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్, కమ్యూనిటీ కోఆర్డినేటర్ నాగేశ్వరి మహిళా రైతు ఉత్పత్తిదారుల సంఘం లీడర్లు పాల్గొన్నారు.

## 18వ వార్డులో సుపరిపాలనలో తొలి అడుగు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి, తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి ఆదేశాను సారం ప్రొద్దుటూరు పురపాలక సంఘం 18 వ వార్డు నందున 141వ బూతు నందు క్లస్టర్ ఇంచార్జ ఎస్ఎం లాల్ బాషా ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని జిన్నా రోడ్డు వీధుల యందు ప్రజల్లోకి తీసుకుపోవడం జరిగింది. ఈ సుపరిపా లనలో తొలగి తొలి అడుగు కార్యక్రమం పట్ల ప్రజలు సంతోషం వ్యక్తపరి చారని లాల్ బాష తెలిపారు. సంక్షేమం, అభివృద్ధి పై ప్రజల అభిప్రాయాలు, ప్రజల సమస్యలను మై టిడిపి యాప్ లో పొందుపరిచారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మాత శిశు సేవలు పూర్తి స్థాయిలో అందించాలి




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** మాత శిశు సేవలు పూర్తి స్థాయిలో అందించాలని డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ టీమ్ డి పి యం ఓ డాక్టర్ శశిభూషణ్, డిఎస్ఓ రమేష్ రెడ్డి, డిప్యూటి ఎస్ఓ హరినాథ్, డిపిఓ నారాయణ, రాజశేఖర్, పిహెచ్ ఎన్ శాంతి లత తెలిపారు. బుధవారం స్థానిక శ్రీరాములపేట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వారు విజిట్ చేసి మాత శిశు సేవల ఆన్లైన్ నమోదు మరియు వారికి అందిస్తున్న సేవల రికార్డ్స్ పరిశీలించి సిబ్బందికి సూచనలు ఇచ్చి మాత శిశు సేవలు పూర్తి స్థాయిలో అందించాలని, గర్భవతి అని తెలిసినప్పటి నుండి వారికి టీకాలు అన్ని రకాల ఆరోగ్య పరీక్షలు చేసి కాన్పు అయ్యేవరకు పూర్తిస్థాయిలో సేవలందించి మరియు టీకాలు పుట్టిన బిడ్డ మొదలుకొని 5 సంవత్సరంల వరకు క్రమం తప్పకుండా వేసి ఆన్లైన్ నందు నమోదు చెయ్యాలని, మాత శిశు మరణాలు జరగకుండా చూడాలని, అన్ని రకాల ఆరోగ్య పథకాల గురించి అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డా భరత్ నారాయణ, డిప్యూటి హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు,ఏ యన్ యం మరియు ఆశలు పాల్గొన్నారు.

## ఈ ఆశా యాప్ ప్రతి రోజు తెరవాలి



**కడప టౌన్ మేజర్‌న్యూస్:** నగరంలోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ కె నాగరాజు ఆధ్వర్యంలో బుధవారం ఆశా కార్యకర్తల సమస్య పరిష్కారముల వేదిక జరిగినది. ఈ సమావేశంలో 17 మంది ఆశా కార్యకర్తలు పాల్గొని తమ సమస్యలు విన్నవించగా 12 మంది ఆశా కార్యకర్తల సమస్యలను తీర్చగలిగారు. అంతేకాక ఈ సమావేశానికి వచ్చిన ఆశా కార్యకర్తల నుద్దేశించి డిఎంహెచ్ఓ మాట్లాడుతూ ప్రతి ఒక్క ఆశా కార్యకర్త ఈ-ఆశ యాప్ ప్రతిరోజు ఓపెన్ చేయాలని, ఐదు ఇండికేటర్స్ ను అప్లోడ్ చేయాలని తెలిపారు. కిల్కారి సేవల గురించి ప్రతి గర్భవతికి తెలియజేసి, వాటిని ఉపయోగించుకోవాలని తెలియజేశారు. కిల్కారి సేవలను ఉపయోగించుకోవడంలో కడప జిల్లా స్టేట్ లో ముందంజలో ఉండవలెనని ఆశా కార్యకర్తలకు సూచించారు ఈ సమావేశంలో డాక్టర్ ఉమామహేశ్వర్ కుమార్ ,వేణు ఆశా డిస్టిక్ కోఆర్డినేటర్ పాల్గొన్నారు

## ముమ్మరంగా వాహనాలు తనిఖీ

### ట్రాఫిక్ సిఐ హాజీవల్లి



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల పట్టణ పరిధిలోని పూలంగళ్లా సర్కిల్ వద్ద మరియు పలు ప్రధాన కూడలి యందు సీఐ హాజీవల్లి తన సిబ్బందితో ద్విచక్ర వాహనాలను ముంబరంగా తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా బుధవారం వాహనాలు తనిఖీలలో భాగంగా ప్రతి వాహనదారుని దగ్గర నుండి వాహనానికి సంబంధించి రికార్డులను లైసెన్సులను పరిశీలిస్తూ , వాహనాలను వద్ద రికార్డులు లేనివారికి జరిమానాలు విధించి పలు సూచనలు సలహాలు అందించారు ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు వాహనాలకు సంబంధించిన రికార్డులను తమ వద్ద తప్పనిసరిగా ఉంచుకోవాలని మద్యం సేవించి వాహనాలు నడపరాదని హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించినప్పుడే ప్రమాదాలను అరికట్టవచ్చునని వాహనదారులకు సూచించారు ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## తన పొలంలో పైప్ లైన్ వేస్తే ఆత్మహత్య చేసుకుంటాం

### రైతులు కుళాయిరెడ్డి, పద్మావతి.



**చాపాడు మేజర్‌న్యూస్:** తన పొలంలో దౌర్జన్యంగా పైప్ లైన్ వేస్తే ఇక్కడే ఆత్మహత్య చేసుకుంటామని చాపాడు మండలం అల్లాడుపల్లె గ్రామానికి చెందిన రైతులు ఏరికల య్యగారి కుళాయిరెడ్డి, పద్మావతి దంప తులు మండల అధికారులకు తెలిపారు. బుధవారం రెవిన్యూ అధికారులు మరియు కుళాయిరెడ్డి తమ్ముడు సుధాకర్ రెడ్డి మాటలు విని దౌర్జన్యంగా తనపోలంలో పైప్ లు తియ్యడానికి జేసీబీతో వచ్చారని ఆ విషయం తెలుసుకొని పొలం దగ్గరికి వెళ్లగా రెవిన్యూ అధికారులు జేసీబీ సహాయంతో పైప్ లైన్ తీయుటకు సిద్ధగా ఉండగా నేను నాభార్య అడ్డుకుంటే వెళ్లిపోయారని కుళాయిరెడ్డి తెలిపారు. ఎప్పుడైనా మా అనుమతి లేకుండా మా పొలం లో దౌర్జన్యంగా పైప్ లైన్ తీస్తే మాకు ఆత్మహత్య శరణ్యం అన్నారు.

## 27న కడపలో జరిగే భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ పర్యటన జయప్రదం చేయాలి




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** 27న కడపలో జరిగే భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ పర్యటన జయప్రదం చేయాలని బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు ఎల్లారెడ్డి, బిజెపి పట్టణాధ్యక్షులు వంకదారి నరేంద్ర రావు తెలిపారు. బుధవారం స్థానిక వైఎంఆర్ కాలనీలోని బిజెపి పట్టణ కార్యాలయంలో ఈ విషయమై సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ బలోపేతమే లక్ష్యంగా సామాన్య కార్యకర్తకి అండగా వుండేదుకు ఆదివారం కడప జిల్లా కేంద్రంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ పర్యటన జరగనుందని కావున కడప జిల్లాలోని బిజెపి రాష్ట్ర స్థాయి నాయకులు జిల్లా స్థాయి నాయకులు మండల అధ్యక్షులు అన్నీ మోర్చాల నాయకులు, మండల కమిటీ నాయకులు ప్రత్యేకంగా క్రియాశీలక సభ్యులు తప్పకుండా పెద్ద ఎత్తున పాల్గొని వియవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు భూమిరెడ్డి భాస్కర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు ఎం కుమారి, ప్రధాన కార్యదర్శులు చెన్నా మోహన్, ముత్యాల శ్రీ శ్రీ శివ నాగిరెడ్డి, చౌడయ్య, హరికృష్ణ ఉపాధ్యక్షులు రవి ప్రకాష్, రవితేజ, వెంకట నారాయణ, పరమేశ్వరరావు, మాజీ అసెంబ్లీ కన్వీనర్ మోత్కూర్ వెంక టరమణ, భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూటమిపాలన తోనే సంక్షేమ అడుగు

– మైదుకూరు నియోజకవర్గం టిడిపి పరిశీలకుడు గురువారెడ్డి

– మండల టిడిపి కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణారెడ్డి



**దువ్వూరు, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వ పాలనతోనే రాష్ట్రంలో ప్రజా సంక్షేమ అడుగు మొదలైందని టిడిపి మైదుకూరు నియోజకవర్గ పరిశీలకుడు గురువారెడ్డి, దువ్వూరు మండల టిడిపి కన్వీనర్ బోరెడ్డి వెంకట ంరమణారెడ్డిలు పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రమైన దువ్వూరులో సుపరిపాలన తొలి అడుగు పట్టణ ఇంచార్జ్ పాపినేని రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారెడ్డి, వెంకటర మణారెడ్డి, పాపినేని రాంబాబు లు మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు, నెరవేర్చిన పథకాలను ఆయన స్థానికులకు విడమరచి చెప్పారు. గత ప్రభుత్వ పాలన లో ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి నిర్వీర్యం చేశారని అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి, రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి పాలన సాగిస్తుందని అన్నారు. ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చడమే చంద్రన్న లక్ష్యం అని అన్నారు. రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనిస్తుందని, పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి కి ప్రభుత్వం దృష్టి సాధించిం దని, పరిశ్రమల స్థాపనకు మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారని, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ టిడిపి నాయకులు తాహిర్ హుస్సేన్, బందే ఖాన్, టిడిపి నాయకులు పెంచికలపాటి వెంకటసుబ్బయ్య ,మహబూబ్ బాషా ,కార్యకర్తలు పాల్గొన్నారు.